తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

మంగళవారం నవంబర్ 25 2025 | సంపుటి :03 | సంచిక :145 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## ‘ప్రత్యేక పరిస్థితుల్లో జరిగిన దుర్ఘటన’..

**తేజస్ ప్రమాదంపై హిందుస్థాన్ ఏరోనాటిక్స్**




2లో

## ‘ఎస్ఐఆర్’ ఎఫెక్ట్..!

**బెంగాల్ నుంచి బంగ్లాదేశీయుల ఇంటిబాట**



‘హకీంపుర్’.. పశ్చిమ బెంగాల్‌లో భారత్- బంగ్లాదేశ్ సరిహద్దులోని ఈ ప్రాంతంలో చరిత్ర పునరావృతమవుతున్నట్లు కనిపిస్తోంది.

2లో

## కాలుష్యాన్ని నెట్ జీరో స్థాయికి తగ్గించాలి: సీఎం చంద్రబాబు


- ప్లాస్టిక్ వ్యర్థాల డిస్పోజ్‌కు విధాన నిర్ణయం
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై సీఎం సమీక్ష
- బయో వ్యర్థాలను 48 గంటల్లోనే డిస్పోజ్ చేయాలి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుమతులివ్వాలి
- ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్‌కు టెక్నాలజీ వాడాలి



మిగతాది 2లో

## మ్యాజిక్ డ్రెయిన్ పనితీరుపై పవన్ కళ్యాణ్ సంతృప్తి

- ఐ.ఎస్. జగన్నాథపురంలో పరిశీలన
- రూ.77 వేల వ్యయంతో మూడు రోజుల్లో పూర్తి
- రాష్ట్రవ్యాప్తంగా అమలుకు దిశానిర్దేశం
- తక్కువ ఖర్చుతో మురుగు సమస్యకు పరిష్కారం
- భూగర్భ జలాల పెరుగుదలకు దోహదం



ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. డ్రెయిన్ నిర్మాణంలో ఎన్ని పొరలు ఉంటాయి, ఎంత లోతులో నిర్మించారు తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న ఇంటి నుంచి ఒక బిందె నీటిని వంపి ఆయన పనితీరుని పరిశీలించారు.
రూ. 77,173 నిర్మాణ వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేవలం మూడు రోజుల్లో ఈ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు.

2లో

## అర్ధరాత్రి సీపీ సజ్జనార్ పెట్రోలింగ్..
## రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి..



హైదరాబాద్: నగర సీపీ వీసీ సజ్జనార్ ఆదివారం అర్ధరాత్రి పెట్రోలింగ్ చేశారు. లంగర్ హౌస్, టోలిచౌకి ప్రాంతాల్లో అర్ధరాత్రి 12 నుంచి తెల్లవారుజాము 3 గంటల వరకు రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేశారు.

2లో

## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

చదువుతోనే ఉజ్వల భవిష్యత్
కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్ కు శ్రీకారం
సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి





మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

మిగతాది 2లో

## హైదరాబాద్‌లో భూముల అమ్మకంపై ప్రభుత్వాన్ని నిలదీయండి:

**కార్పొరేటర్లతో కేటీఆర్**



హైదరాబాద్: పార్టీ వెంటే ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో ఆయన సమావేశమయ్యారు. బల్దియా సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.

## జీవితంలో అవమానాలు సహజం..

**లక్ష్యంతో పని చేస్తేనే విజయం: లోకేశ్**

- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘విలువల విద్య’ సదస్సులో చాగంటితో కలిసి లోకేశ్ పాల్గొన్నారు.
- పిల్లల్ని సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు.
- “పిల్లల్లో మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి.





2లో

## అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు: అచ్చెన్నాయుడు

- ఘంటశాలలో ‘రైతన్న మీకోసం’ ప్రారంభం
- ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగం కీలకం
- ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలి
- యాంత్రీకరణే రైతు భవిష్యత్ ఆయుధం
- జగన్ విమర్శలు సిగ్గుచేటు: మంత్రి

2లో



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం నవంబర్ 25 2025

# సంపాదకీయం

## ఎఐ ఆర్భాటం..ఉద్యోగాల చెలగాటం

ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఎ.ఐ) అనే కృత్రిమ మేధ చుట్టూ పరిభ్రమిస్తున్న ప్రపంచ ఆర్థిక సాంకేతిక చర్చ ఇప్పుడు భారత దేశాన్నీ తెలుగు రాష్ట్రాలనూ తాకింది. విశాఖలో గూగుల్ అదానీ ఎ.ఐ డేటా సెంటర్ స్థాపనకు ఒప్పందంతో ఈ చర్చ మరింత వేడిపుంజుకుంది. 1500 కోట్ల డాలర్ల పెట్టుబడితో రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయనే ప్రచారంపైనా చాలా వాదోపవాదాలు నడిచాయి. ఈ డేటా సెంటర్‌ల భూసేకరణ, పర్యావరణపై ప్రభావంపైన కూడా భిన్నాభిప్రాయాలు ఇంకా సాగుతున్నాయి కూడా. ఈ క్రమంలో విశాఖ డేటా సెంటర్ క్రెడిట్ వార్ పరాకాష్టకు చేరి మేమంటే మేమని వైసిపి, టిడిపి లు ప్రచారం హోరెత్తించాయి. ఆ రాజకీయాలు అలా వుంచితే ఈ సమయంలో ప్రపంచవ్యాపితంగా ఇదే విధంగా ఎ.ఐ పై చర్చలు సాగుతున్నాయి. ఉత్పత్తి సాధనాలు సాంకేతిక పరిజ్ఞానం ఆధునీకరణలో ఎప్పుడూ ముందుకు పోవలసిందే. కానీ అదే సమయంలో ఉద్యోగాలపై, ఉత్పత్తిపై దాని ప్రభావం ఏమిటి అనేది కూడా తప్పక అవగాహన పెంచుకోవలసిన విషయం. ఇతరులెవరో కాకుండా నేరుగా గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల సిఇవోలు, ప్రఖ్యాత ఆర్థికవేత్తలు ఈ విషయంలో ఏం చెప్పారో తెలుసుకోవడం కన్నా ఇందుకు మెరుగైన మార్గం వుండదు.

**సిఇవోల సంకేతాలు**

గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సిఇవో సుందర్ పిచారు మొన్న బుధవారం మాట్లాడుతూ ప్రస్తుతం ఎ.ఐ కి సంబంధించి సాగుతున్న హడావుడిలో హేతుబద్దత కొంత లోపిస్తున్నదని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాపితంగా పెద్ద కంపెనీలు ఎ.ఐ వ్యవస్థలకు మారడం ద్వారా ఖర్చులు తగ్గించుకునేందుకు, లాభాలు పండించుకోవడానికి భారీ బడ్జెట్లు కేటాయించడం జరుగుతున్నది. గూగుల్ జెమినీ, చాట్‌బాట్, ఎ.ఐ చిప్స్ తీసుకొచ్చింది. ఓపెన్ ఎ.ఐ మైక్రోసాఫ్ట్ మధ్య పోటీ కూడా సాగుతున్నది. గత ఏడు నెలల్లో ఆల్ఫాబెట్ షేర్ల విలువ మూడున్నర లక్షల కోట్ల డాలర్లు పెరగడానికి ఎ.ఐ వెల్లువ కారణమైంది. ఎ.ఐ బుడగకు కారణమైన సంక్లిష్ట ఆర్థిక ఇంజనీరింగ్ దీని వెనక వుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎ.ఐ బుడగ పగిలిపోతే గూగుల్ తట్టుకోగలదా అని సుందర్ పిచారుని ప్రశ్నించినపుడు మాతో సహా ఏ కంపెనీ కూడా ఈ ముప్పు తప్పించుకోజాలదని సమాధానమిచ్చారు. గతంలో వచ్చిన ఇంటర్నెట్ వ్యవహారాన్ని ఇందుకు ఉదాహరణగా చూపారాయన. ఇంటర్నెట్ వచ్చినపుడు కూడా ఇలాగే అతిగా పెట్టుబడులు పెట్టారు. అయితే అది ఇంటర్నెట్ నిజంగా అంత బలమైందా అని మాలాంటివాళ్లం ఎప్పుడూ ప్రశ్నించలేకపోయాము. అప్పుడు జరిగినట్టే ఇప్పుడూ జరుగుతుంది. ఇందులో కొంత హేతుబద్దత వుంది. ఇలాంటి సమయాల్లో హేతురాహిత్యం కూడా కొంత వుంటుందని సుందర్ పిచారు తేల్చిచెప్పేశారు.

పిచారుతో పాటు ఓపెన్ ఎ.ఐ సిఇవో శాం ఆల్మన్ కూడా ఎ.ఐ సాంకేతిక వ్యవస్థలో కొన్ని అంశాలు నిజంగా గాలిబుడగ స్వభావంతో వున్నాయని వ్యాఖ్యానించారు. దాని గురించి చెప్పడం చాలా ఆసక్తిగానూ వుంటుందన్నారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ మాట్లాడుతూ దీనివల్ల ఎ.ఐ ప్రభావంతో పారిశ్రామిక బుడగ కూడా వస్తుందని చెబుతూ ఈ రెండింటికీ మధ్య తేడాను వివరించే ప్రయత్నం చేశారు. "బ్యాంకింగ్ బుడగ, బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం%ా% 2008లో అది ఎంతో దుష్ప్రభావం చూపింది. సమాజం అలాంటి వాటిని రాకుండా చేయాలని కోరుకుంది. పరిశ్రమలకు సంబంధించిన బుడగల సంగతీ అంతే. అయితే మంచి బుడగలూ వుంటాయి. అంతా అయిపోయాక చూస్తే వాటివల్ల కలిగిన ఫలితాలేమిటో ఎవరు విజేతలో వాటి వల్ల ఎవరు ప్రయోజనం పొందారో అర్థమవుతుంది" అంటూ నర్మగర్భంగా మాట్లాడారు.

మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల కూడా ఈ సమయంలో ఇండియా లోనే పర్యటిస్తున్నారు. ఎ.ఐ శకంలో తమ వాణిజ్య నమూనా పూర్తిగా మరోసారి ఆలోచించుకోవలసి వుంటుందని ఆయనన్నారు. పదిహేనేళ్ల కిందట క్లౌడ్ కంప్యూటింగ్‌కు మారినప్పుడు తమకు పనిచేసి పెట్టిన నిపుణుడు రోల్ఫ్ హార్బ్నే మళ్లీ ఈ దశలోనూ పరివర్తనకు తోడ్పడాలని తెచ్చుకున్నారు. 2025 జులైలో తమ ఉద్యోగులకు దీనిపై లేఖ రాసిన సత్య నాదెళ్ల అనిశ్చిత పరిస్థితి, గజిబిజి లో లే ఆఫ్‌లకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పరిశ్రమలో కావలసింది విజయమేనంటూ వినియోగదారుల కొత్త అవసరాలను అందుకోవడం కోసం ఇప్పుడున్న వాణిజ్య నమూనా మార్పుతో కొత్త తరహా ఉద్యోగాలు సృష్టించాల్సి వస్తుందన్నారు. దీర్ఘకాలంలో మైక్రోసాఫ్ట్ మనుగడ కోసం ఎంతో ఆందోళన సత్య నాదెళ్ల లేఖలో ప్రతిబింబించిందని మీడియా వ్యాఖ్యానించింది. మినీ కంప్యూటర్లను ఒకప్పుడు పాలించిన డిజిటల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ కొన్ని వ్యూహాత్మక తప్పిదాలు చేసిన కారణంగా మటుమాయమైపోయిన ఉదాహరణ తనను వెంటాడుతున్నదని పేర్కొన్నారు. మనం సృష్టించిన కొన్ని అతి పెద్ద వ్యాపార వ్యవస్థలు మనం ముందుకు పోతున్నకొద్దీ కొరగానివిగా మారిపోవచ్చని హెచ్చరించారు. మైక్రోసాఫ్ట్ అనేది వినియోగదారీ పరికరాలను సరఫరా చేసే పరిస్థితి నుంచి ఎ.ఐ ఏజంట్లకు అంటే యంత్రాలకు మౌలిక సదుపాయాల కల్పనలో సహకరించే పాత్రలోకి మారిపోవచ్చని సూచించారు. వాస్తవానికి సత్య నాదెళ్ల స్వయంగా తన గత పాత్ర నుంచి మారిపోగా మరొకరిని తీసుకొచ్చారు. సుందర్ పిచారు మాట్లాడుతూ ఎ.ఐ అనేది సిఇవో లను కూడా వదలిపెట్టబోదని చెప్పిన దాని ప్రభావం ఇక్కడ మనకు కనిపిస్తుంది. సత్య నాదెళ్ల మాటలు అతి తీవ్ర హెచ్చరిక అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్వయంగా నిర్వహించిన ఐ.టి కంపెనీల అధినేతల సమావేశంలోనే ఎ.ఐ పై పెట్టుబడులు పెంచాలని నిర్ణయానికి వచ్చిన విషయం గతంలో చెప్పుకున్నాం. మీరు ఇప్పుడు ఏ పత్రిక చూసినా డేటా సెంటర్‌పై లేదా ఎ.ఐ పై ఇంత పెట్టుబడి పెట్టాలని నిర్ణయించినట్టు ప్రకటనలే కనిపిస్తున్నాయి. ఉదాహరణకు టి.సి.ఎస్ తో కలసి డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి టిపిజి ఒప్పందం చేసుకోగా అందుకు 200 కోట్ల డాలర్లు పెట్టుబడి పెడతామన్నారు. 1.2 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటరర్ నిర్మాణానికి దాదాపు 700 కోట్ల డాలర్లు పెట్టుబడి పెడతామని టి.సి.ఎస్ ప్రకటించింది. సత్య నాదెళ్ల స్వయంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ తదితరులను కలుసుకున్నారు.

**లేఆఫ్‌లు..తొలగింపులు..**

అమెరికాలో ఇప్పుడు వరస లేఆఫ్‌ల కాలం నడుస్తున్నది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నిర్వహణ వ్యయం పెరిగిపోయిందని అనేక కంపెనీలు చెబుతున్నాయి. ఇంకొన్ని ఎ.ఐ కి అనుగుణంగా మారడం వంటి కారణాలు చూపిస్తున్నాయి. 43 రోజుల షట్‌డౌన్ దీనికి ఆజ్యం పోసింది. 4.4 శాతం నిరుద్యోగం పెరిగింది. మహిళలలో 7.5 శాతం నిరుద్యోగం పెరిగింది. ఒక్క ఆగష్టు నెలలోనే 4000 ఉద్యోగాలు వూడాయి. నవంబరులో వెరిజోనా కంపెనీ 13 వేల మందినీ, జనరల్ మోటర్స్ 1700 మందినీ, పారమౌంట్ 2 వేల మందిని (పది శాతం సిబ్బందిని), అమెజాన్ 14 వేల మందినీ తొలగిస్తున్నట్టు ప్రకటించాయి. మొత్తం 30 వేల కార్పొరేట్ ఉద్యోగాలు కత్తిరిస్తున్నట్టు అమెజాన్ వెల్లడించింది. యుపిఎస్ 48 వేల ఉద్యోగాల కోత ప్రకటించింది. నెస్లె ప్రపంచవ్యాపితంగా 16 వేల మందిని తొలిగిస్తానని చెబితే డేనిష్ ఫార్మా కంపెనీ నోవో నోర్సిడిక్ 9 వేల ఉద్యోగాలకు ఎసరుపెట్టింది. ఇంటెల్ ఇప్పుడున్న 99,500 మంది ఉద్యోగుల సంఖ్యను 75 వేలకు తీసుకురానున్నట్టు సిఇవో లిప్ బూ టాన్ వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ 6 వేల మందినీ, ప్రాక్టర్ అండ్ గాంబిల్ 7 వేల మందినీ తొలగిస్తామని ప్రకటించాయి.

## అర్ధరాత్రి సీపీ సజ్జనార్ పెట్రోలింగ్..
## రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి..

మొదటి పేజీ తరువాయి

వారి నేర చరిత్ర, జీవనశైలిపై ఆరా తీశారు. నేర ప్రవృత్తి మానుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో తెరిచి ఉన్న దుకాణాల నిర్వాహకులను సీపీ హెచ్చరించారు. పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తతను తనిఖీ చేసి గస్తీ పాయింట్లు, స్పందన వేగంపై సమగ్ర పరిశీలన చేశారు. నగర భద్రతపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.

## జీవితంలో అవమానాలు సహజం..

మొదటి పేజీ తరువాయి

విజయవాడ: విద్యార్థుల భవిష్యత్ కోసమే ప్రవచనకర్త, ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు రూపొందించిన పుస్తకాలు అందిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విలువల విద్య' సదస్సులో చాగంటితో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. పిల్లల్ని సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు."పిల్లల్లో మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. మహిళలను గౌరవించినప్పుడే సమాజం బాగుంటుంది. సినిమాల్లోనే కాకుండా వెబ్‌సిరీస్‌ల్లోనూ మహిళలను అగౌరవంగా చూపించకూడదు. మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మహత్యలు సరికాదు. జీవితంలో అవమానాలు సహజం. లక్ష్యంతో పని చేస్తే విజయం సాధించగలం. టీచర్ల సమస్యలను చాలా వరకు పరిష్కరించాం. విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తున్నాం" అని లోకేశ్ అన్నారు.

## మ్యాజిక్ డ్రెయిన్ పనితీరుపై పవన్ కళ్యాణ్ సంతృప్తి

మొదటి పేజీ తరువాయి



పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో మురుగు నీటి నిర్వహణ మెరుగుపర్చేందుకు ఈ మ్యాజిక్ డ్రెయిన్ వ్యవస్థను తీసుకువచ్చారు. మలి విడత పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఐ.ఎస్. జగన్నాథపురంలో నిర్మించిన డ్రెయిన్‌ను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి దాని పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా గ్రామాల్లో కూడా దశలవారీగా దీనిని అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఇది మురుగునీటి సమస్యలకు తక్కువ ఖర్చుతో మెరుగైన పరిష్కారం చూపుతుంది. సిమెంట్ డ్రెయిన్ కిలోమీటరుకు రూ.50 లక్షల ఖర్చుతో పోలిస్తే, మ్యాజిక్ డ్రెయిన్ 1 కి.మీ. ఖర్చు రూ.7.5 లక్షలు మాత్రమే. మూడు పొరల ఫిల్టర్ వ్యవస్థ ద్వారా మురుగునీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది. పుణ్యక్షేత్రం కావడంతో ఐ.ఎస్. జగన్నాథపురంలో పనులు ప్రాధాన్యంగా చేపట్టారు, ద్వారక తిరుమల మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా అమలు జరుగుతోంది.

## అన్నదాత అభివృద్ధికి
### పంచసూత్రాలు: అచ్చెన్నాయుడు

మొదటి పేజీ తరువాయి



రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతోందని వ్యవశాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సోమవారం కృష్ణ జిల్లా, ఆవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటశాల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు, ఆవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలసి ప్రారంభించారు.

పంచసూత్రాలు – నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో ఈ విధానాన్ని చేపట్టామన్నారు. వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకురావడం ద్వారా రైతుల సాగును లాభసాటి చేసేందుకు ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలిపారు. ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి అన్నారు.

పంచసూత్రాలను ప్రతి రైతు ఇంటికి వెళ్లి, కనీసం 20 నిమిషాల పాటు వివరించేందుకు పెద్దస్థాయి కార్యక్రమం చేపట్టామని మంత్రి వెల్లడించారు. నందమూరి తారక రామారావు, సీఎం చంద్రబాబుల హయాంలో నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, వారి కృషి వలనే కృష్ణా డెల్టాకు నీటి సమస్య రాలేదని వివరించారు. యాంత్రికరణ, అగ్రిటెక్ పరికరాలు రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని, డ్రోన్ల ద్వారా మందు పిచికారీ చేయడం, ఏ ఎకరాలో ఏ వ్యాధి వచ్చిందో గుర్తించడం వంటి అత్యాధునిక విధానాలు రైతు ఖర్చులు తగ్గించి, దిగుబడిని పెంచే విధానాలు అని అన్నారు.

జగన్ విమర్శలపై మండిపాటు

రైతన్న మీకోసం కార్యక్రమం రైతులను రోడ్డు మీద పడేస్తుంది అని పులివెందుల ఎమ్మెల్యే జగన్ అనడం సిగ్గుచేటని మంత్రి మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి వ్యవసాయాన్ని గాలికి వదిలేసిన వ్యక్తి కూటమి ప్రభుత్వంపై మాట్లాడటం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక దిగుబడులు వచ్చినా ధరలు రాక రైతులకి జరిగిన ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అండగా నిలిచిందని, బడ్జెట్‌లో 300 కోట్లు పెట్టినా, దాదాపు 1000 కోట్లు ఖర్చు చేసి రైతు పంటలు కొనుగోలు చేసామన్న విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అభివృద్ధిపై జగన్ ఓపెన్ డిబేట్కు రావాలని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

## 'ప్రత్యేక పరిస్థితుల్లో జరిగిన దుర్ఘటన'..

మొదటి పేజీ తరువాయి

బెంగళూరు: హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసిన తేజస్ యుద్ధ విమానం దుబాయ్ ఎయిర్ షోలో శుక్రవారం కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో పైలట్ వింగ్ కమాండర్ నమాంశ్ స్యాల్ మృతిచెందారు. ఆయన మరణం పట్ల కంపెనీ తీవ్ర విచారణ వ్యక్తం చేసింది. మరోవైపు ఈ ఘటనతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో హెచ్‌ఏఎల్ షేర్లు భారీగా పడిపోయాయి. దీంతో ప్రమాదాన్ని ప్రత్యేక పరిస్థితుల్లో సంభవించిన దుర్ఘటనగా కంపెనీ అభివర్ణించింది.

కంపెనీ షేర్లు సోమవారం ఉదయం ఎనిమిది శాతానికి పైగా పడిపోయాయి. దుబాయ్ ఎయిర్ షోలో జరిగిన ఈ సంఘటనను 'అసాధారణ పరిస్థితుల వల్ల తలెత్తిన ప్రత్యేక దుర్ఘటన'గా హెచ్‌ఏఎల్ పేర్కొంది. ఈ ప్రమాదం తమ సంస్థ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక పనితీరు లేదా భవిష్యత్తు డెలివరీలపై ఎలాంటి ప్రభావం చూపదని హామీ ఇచ్చింది. అయినప్పటికీ.. బీఎస్‌ఈలో షేరు ఓ దశలో దాదాపు 8 శాతం తగ్గి రూ. 4,205 వద్ద ట్రేడైంది.

ప్రమాదంపై విచారణ జరుపుతున్న ఏజెన్సీలకు తమ పూర్తి సహకారం ఉంటుందని హెచ్‌ఏఎల్ తెలిపింది. అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చింది. ఈ విషయంలో వాటాదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తామని పేర్కొంది.

ఈ తేజస్ యుద్ధ విమానం తమిళనాడులోని సూలూరు స్క్వాడ్రన్‌కు చెందినది. సుమారు ఎనిమిది నిమిషాలు విన్యాసాలు చేసిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విచారణకు ఆదేశించింది.

## కాలుష్యాన్ని నెట్ జీరో స్థాయికి తగ్గించాలి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అన్ని రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు త్వరలో ఓ విధాన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సహా వివిధ శాఖల అధికారులతో సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్యాన్ని నెట్ జీరో స్థాయికి తగ్గించాలని, గాలి, నీరు, ఇండస్ట్రీయల్ వేస్ట్, బయో వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ వంటి వాటిల్లో అధ్యయనం కోసం టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, వివిధ వ్యర్థాలను సర్క్యులర్ ఎకానమీ విధానానికి అనుసంధానం చేయాలని అన్నారు. మొత్తంగా 15,526 హెల్త్ కేర్ ఫెసిలిటీస్ ద్వారా వచ్చే బయో వ్యర్థాలను 48 గంటల్లోగా డిస్పోజ్ చేయాల్సిందేనని, దీని పర్యవేక్షణకు సీసీ టీవీలను వినియోగించాలని ఆదేశించారు.

ఎయిర్ క్వాలిటీని అన్ని కోణాల్లో విశ్లేషించాలని, మానిటరింగ్ కోసం లేటేస్ట్ టెక్నాలజీని వినియోగించి, ఆ డేటాను అవేర్-2.0 వ్యవస్థకు అనుసంధానం చేయాలని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను దృష్టిలో ఉంచుకుని, రెడ్ జోన్ పరిశ్రమలకు 12 రోజులు, ఆరేంజ్ జోన్కు 10 రోజులు, గ్రీన్ జోన్కు 3 రోజుల్లో అనుమతులు ఇవ్వాలని సూచించారు. సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్లు, మైనింగ్ పొలూష్యన్ విషయంలోనూ చర్యలు చేపట్టాలన్నారు.

మైక్రో ఇరిగేషన్‌లో ప్లాస్టిక్ షీట్స్ వినియోగం వల్ల రైతులకు దీర్ఘ కాలంలో ఇబ్బందులు తలెత్తకుండా బయో షీట్స్ వేసేలా అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అవసరమైన సిబ్బంది కావాలని ఆ సంస్థ ఛైర్మన్ కృష్ణయ్య కోరగా, సీఎం అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భూముల అమ్మకంపై
## ప్రభుత్వాన్ని నిలదీయండి:

మొదటి పేజీ తరువాయి

పదేళ్ల పాటు ఎలాంటి అవినీతికి తావు లేకుండా పనిచేశారని.. కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతంగా సేవలందించారని కొనియాడారు.ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేశారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోరాడిన తీరుకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. పరిశ్రమలకు కేటాయించిన వాటితో పాటు హైదరాబాద్‌లో భూముల అమ్మకంపై బల్దియా సమావేశంలో నిలదీయాలని ఆయన సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు జీహెచ్‌ఎంసీ ఎన్నికలు నిర్వహించినా సిద్ధంగా ఉండాలని.. అందరినీ పార్టీ గెలిపించుకుంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

మొదటి పేజీ తరువాయి



జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం.త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# సనత్ నగర్ లోని బి కె గూడ లో గల సీనియర్ సిటీజన్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) నవంబర్ 24**

అభివృద్ధి కి కేరాఫ్ గా సనత్ నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సనత్ నగర్ లోని బి కె గూడ లో గల సీనియర్ సిటీజన్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు పైబడిన 34 మంది, 70 సంవత్సరాలు పైబడిన 32 మంది సీనియర్ సిటీజన్స్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో సన్మానించి మెమెంటో లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ






వయసు సైతం లెక్క పెట్టకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. 2014 లో తాను సనత్ నగర్ ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత సీనియర్ సిటిజన్ కౌన్సిల్ కు సౌకర్యార్థం కార్యాలయం నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపాల్సిన సమయంలో సమాజానికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ఒక కమిటీ గా ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని చెప్పారు. సీనియర్ సిటిజన్స్ చేపట్టే కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నానని, ఇక ముందు కూడా ఉంటాయని చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గంలో 2014 తర్వాతనే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెట్టామని చెప్పారు. ఇక్కడి నుండి ఎమ్మెల్యే గా గెలిచి ముఖ్యమంత్రి గా చేసిన మర్రి చెన్నారెడ్డి హయాంలో కూడా సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు జరగలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, మాజీ అధ్యక్షులు పార్థసారధి, మానిక్ రావ్ పాటిల్, సభ్యులు అనంత రెడ్డి, కృష్ణ దేవ్ గౌడ్, సాయి, నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి లో వైభవంగా కావిడి ఉత్సవం

- కావడి ఉత్సవం ప్రారంభించిన ఎమ్మెల్యే

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** ఈ నెల 26 న కుమార సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవ సందర్భంగా ఎంతో ప్రసిద్ధి గాంచిన అనపర్తి వీర్రాజుమామిడి వద్ద గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి కావడి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సోమవారం తొలుత అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేసి కావడి భుజాన ఎత్తుకుని ఉత్సవాన్ని ప్రారంభించారు. 276 మంది స్వామివారి మాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి కావడి ఉత్సవంలో పాల్గొని ఉత్సవానికి వన్నెతెచ్చారు.అనపర్తి ప్రధాన వీధుల్లో తమిళనాడు పళనిని మైమరిపించే విధంగా స్వాములు కావడి నృత్యం చేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. తొలుత ఆలయం వద్ద



సంతానం లేని మహిళలు ప్రాంగణంలో పడుకుని కావడి భుజాన్ని ఎత్తుకున్న సుబ్రహ్మణ్య స్వాములు మహిమలు పై దాటుకుంటూ ఉత్సవం నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున కలశ బిందెలతో స్వాముల పాదాలకు పసుపు నీళ్ళు పోస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక రథాన్ని ఏర్పాటు చేసి శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను కొలువు తీర్చి ఆలయ అర్చకులు చందు శర్మ చే తీర్థప్రసాదాలు అందించారు.కోలాట నృత్యం, డప్పు వాయిద్యాలు, విచిత్ర వేషధారణ మధ్య స్వామి వారిని ఊరేగించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పలువురు ప్రముఖులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ, పోలీస్ శాఖ భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లిడి ఆదినారాయణ రెడ్డి,ఓగిరెడ్డి సత్తి రెడ్డి (జమిందార్) ఇంకా పలువురు నేతలు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పట్టణంలో ఘోర ప్రమాదం నుండి బయటపడ్డ స్కూల్ బస్సు

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 24:**

గత రెండు రోజుల నుండి ముందు జాగ్రత్తగా స్కూల్ బస్సులను పరిశీలించండి అని పత్రికాముఖంగా అధికారులకు తెలిపిన పట్టించుకోని పరిస్థితి ఈరోజు జరిగిన ఘటనతోనైనా అధికారులు మొద్దు నిద్రలో నుండి మేల్కొని జహీరాబాద్ పట్టణంలోని అన్ని స్కూల్ బస్సులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా చూడకండి ప్రమాదాల నుండి ప్రజల విలువైన ప్రాణాలు కాపాడండి

పి. రాములు నేత

జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు

జహీరాబాద్ పట్టణంలో నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల స్కూల్ బస్సులు నిబంధనల ప్రకారం నిబంధనల లేవని చెప్పి గత రెండు రోజుల నుండి పత్రికాముఖంగా ప్రభుత్వాధికారులకు తెలిపిన ఎలాంటి పట్టింపు లేదు వాస్తవానికి ఈరోజు జహీరాబాద్ పట్టణానికి చెందిన రావుస్ స్కూల్ బస్సు బీదర్ చౌరస్తాలో ఘోర ప్రమాదం నుండి బయటపడింది ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి నష్టం లేదు




స్కూల్ బస్సు కింది భాగంలో మంటలు అంటుకోవడంతో దట్టమైన పొగలు రావడంతో స్కూల్ బస్సులో ఉన్న చిన్న పిల్లలు అరుపులు కేకలతోనే స్కూల్ బస్సు నుండి దిగిపోయినారు వెంటనే డ్రైవరు బ్యాటరీ కనెక్షన్ తొలగించడంతో మంటలనుండి బస్సు బయటపడగలిగింది బస్సు లో పూర్తిస్థాయి కేబుల్ మొత్తం కాలిపోయి రోడ్డుమీద పెద్ద మంట ఏర్పడింది నిజానికి ఈ ప్రమాదంలో డ్రైవర్ జాగ్రత్తగా వ్యవహరించకపోతే పిల్లల ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి ఇంత ప్రమాదం జరిగిన మంటలు ఆర్పడానికి కనీస వసతులైన ఫైర్ కంట్రోల్ చేసే పరికరాలు బస్సులో లేకపోవడం చాలా విడ్డూరం పరిశీలించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తూగుతూ తమ ఇష్టారాజ్యంగా లైసెన్సులు జారీ చేస్తున్నారు స్కూల్ బస్సులు స్కూల్ బస్సుల లాగా కాకుండా ప్రైవేట్ స్కూల్ యజమానులు తమ ఇష్టా రీతిగా వాటిని వాడుకుంటూ ట్రావెల్ ఏజెన్సీ యాజమానుల్లా వ్యవహరిస్తున్నారు ఈ బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు ఏదైనా జరిగితే ఏ ఒక్క రూపాయి పరిహారం కూడా రాదు వాస్తవానికి స్కూల్ బస్సులను పెండ్లిలకు ఫంక్షన్లకు వాడుకోకూడదని నిబంధనలను ఉన్నప్పటికిని తరచుగా వాటిని పెండ్లిలకు ఇతరత్రా ఫంక్షన్లకు అద్దెకిస్తున్నారు ఇకనైనా అధికారులు ఈరోజు జరిగిన ఘటనలు పునరావృతం కాకముందే పూర్తిస్థాయిగా బస్సులన్నింటినీ పరిశీలించండి వాటిపై పని చేసే డ్రైవర్ల పరిస్థితులను కూడా గమనించండి లేకపోతే రాబోయే రోజులలో ఇంతకంటే ఘోరమైన ప్రమాదాలు జరిగితే వాటిలలో ఏవైనా ప్రాణ నష్టాలు జరిగితే దానికి పూర్తి బాధ్యత మోటార్ వెహికల్ ఇనిస్పెక్టర్ వహించాల్సి ఉంటుంది ఇప్పటికే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక రకాల బస్సు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతా ఉంది ఇలాంటి ప్రమాదాలలో ఏదైనా ప్రాణ నష్టం జరిగితే దానికి సంబంధిత పర్యవేక్షక అధికారులు గానీ నాయకులు గానీ అట్టి ప్రమాదంలో కోల్పోయిన ప్రాణాలను తిరిగి ఇవ్వలేము కాబట్టి తప్పనిసరిగా చర్యలు తీసుకోనండి అని జహీరాబాద్ ప్రజల పక్షాన జాగో తెలంగాణ కోరుచుంది కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజ్జ భాస్కర్ కార్యవర్గ సభ్యులు శాంత్ కుమార్ మహమ్మద్ ఇమ్రాన్ అరవింద్ ప్యార్ల దశరథ్ మాదినం శివప్రసాద్ నగారి రవి బాలు మొదలగు వారు పాల్గొన్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ నియామకం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఇటీవల ప్రకటించిన కొత్త నియామకాలలో ఎంపికైన నాయకులు పార్టీ ప్రధాన నాయకులు తీన్మార్ మల్లన్నని, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ %౦% ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి సుధగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ నియామక పత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, జనరల్ సెక్రెటరీ కోట్లు వాసుదేవ్, అలాగే ఇతర జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

నాయకులు ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, డిజిటల్ విస్తరణ, సోషల్ మీడియా బలోపేతం, అలాగే గ్రామ స్థాయి కార్యకలాపాల వేగవంతం వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న కొత్తగా నియమితులైన



నాయకులకు పార్టీ భవిష్యత్ కార్యాచరణ, వారి బాధ్యతలు, ప్రజలతో అనుసంధానాన్ని పెంపొందించే కార్యక్రమాలపై స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు. బీమాగొని మహేష్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్, మింగని నర్సింగ్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్, పానుగోటి సందీప్ ఉపాధ్యక్షుడు, మద్దిగుడెం జనార్దన్ ముదిరాజ్ ఉపాధ్యక్షుడు, బొంగు వెంకటేష్ గౌడ్ అధికార ప్రతినిధి,సబ్బరి గారి రాజు అధికార ప్రతినిధి,శాగంటి శ్రీనివాస్ సహాయక కార్యదర్శి,నారబత్తుల లింగాచారి, సహాయక కార్యదర్శి అలే వీరభద్రయ్య, సహాయక కార్యదర్శి తెల్ల ప్రశాంత్ మీడియా ఇంచార్జి, బందారు విజయలక్ష్మి మహిళా అధ్యక్షురాలు,గుల్ల వాసుకి వర్కింగ్ ప్రెసిడెంట్, వనం పద్మ ఎగ్జిక్యూటివ్ మెంబర్,దాస్యం మౌనిక కార్యదర్శి, తదితరులు నియమితులయ్యారు..

# ఓటు చోరీ ని అడ్డుకొని తీరుతాం... బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ అయిన ఓట్ చోరీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఓటు చోరీ అయ్యే విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్ లో ఇన్చార్జి రమేష్ అధ్యక్షతన బ్లాక్, డివిజన్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఓట్ చోర్ ను అడ్డుకునేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు గట్టిగా పోరాడాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని రేపటి నుండే మొదలుపెట్టనున్నట్టు రమేష్ తెలిపారు.

## రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



**జూబ్లీహిల్స్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) నవంబర్ 24**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ ఈ రోజు రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయ కేతనం ఎగురవేసి జూబ్లీహిల్స్ నూతన శాసనసభ్యులుగా ఎన్నికైన వల్లాల నవీన్ యాదవ్ ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభినందించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు బీ.సీ.జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ రమేష్ యాదవ్ .వాసు .దీపక్ చక్రి .తదితరులు పాల్గొన్నారు.



## ఏకాత్మ ర్యాలీ ప్రారంభించి పాల్గొన్న ఎమ్మెల్యే




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలు సందర్భంగా అనపర్తి లో మేరా భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏకాత్మత ర్యాలీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.సోమవారం అనపర్తి రైల్వే స్టేషన్ నుండి దేవి చౌక్ సెంటర్ వరకు విద్యార్థులు , కూటమి నేతలతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలనే ఆలోచనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తా... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశలో ఆయన కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని సి బి సి ఐ డి, ఎన్ ఆర్ ఎస్ ఎ, డైమండ్ హిల్స్, వసంత నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. స్థానిక ప్రజలు, అసోసియేషన్లతో సమావేశమై సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయా కాలనీలో నెలకొన్న త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ దీపాలు, రాత్రి సమయాల్లో పోలీస్ పెట్రోలింగ్, సర్వీస్ రోడ్లు వంటి సమస్యలను ప్రజలు ప్రస్తావించారు. వసంత నగర్ కాలనీలో ప్లాట్ల రిజిస్ట్రేషన్, సి బి సి ఐ డి కాలనీలో భవన నిర్మాణాలకు అనుమతులపై తలెత్తుతున్న సమస్యలను వారు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. కాగా విధిదీపాలు తాగునీరు డ్రైనేజీ లాంటి చిన్న చిన్న సమస్యలపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ విషయమై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రితో మాట్లాడి శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని రమేష్ హామీ ఇచ్చారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భాను, మధు, బాబురావు , సుధా తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణుడికి లేని కుల వివక్ష మీకెందుకు..!?

- ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు
- మా మాదిగ జాతికి చెందిన జాంబవంతుడి కూతురును శ్రీకృష్ణుడు వివాహమాడలేదా..?
- ఎల్లంపల్లిలో మాదిగ బిడ్డను హత్య చేసింది యాదవుడే కదా..!
- లోకంలో ఇదేం ధర్మమని ప్రశ్నించిన "మందకృష్ణ మాదిగ"
- అందరూ సమానమేనని హిందూ ధర్మ రక్షకులు ముందుకు రండి
- కుల మత వివక్షలేని రాజ్యాన్ని స్థాపిద్దాం
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల వివక్ష రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలి
- కరోనా కంటే ప్రమాదకర కుల వ్యవస్థను నిర్మూలించాలి
- ఎర్ర రాజశేఖర్ బెయిల్ రాకూడదు.. జైల్లో ఉన్నప్పుడే పూర్తి విచారణ సాగాలి
- పోలీసు, రెవెన్యూ, ఎస్సీ కమిషన్ అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి
- ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన మందకృష్ణ మాదిగ
- ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ – స్థానిక అధికారులతో ఫోన్లో సంప్రదింపులు







హిందువుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణ భగవానుడు సాక్షాత్తు వివాహమాడింది తమ మాదిగ జాతికి చెందిన జాంబవంతుడు కుమార్తె జాంబవతి అని ఆ దేవుడికి లేని వివక్ష యాదవుడికి ఎందుకని ? ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవల దళితుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు గురైన సందర్భంగా సోమవారం ఎర్ర రాజశేఖర్ దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ సతీమణి ఎర్రవాణి, అతడి తండ్రి ఎర్ర మల్లేష్ తదితరు కుటుంబ సభ్యులను మందకృష్ణ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు దారి తీసిన విషయాలను వారి నుండి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ స్థానిక మీడియాతో మందకృష్ణ మాదిగ మాట్లాడారు.

హిందువులు పూజించే శ్రీకృష్ణుడు, యాదవులకు ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడు ఆనాడు తమ జాతికి చెందిన జాంబవంతుడు కుమార్తె జాంబవతిని వివాహమాడారని ఆయనకు లేని కుల వివక్ష ఇక్కడ యాదవులకు ఎందుకని ? మందకృష్ణ మాదిగ అన్నారు. ఎల్లంపల్లి గ్రామంలో దళితుడు ఎర్ర రాజశేఖర్ సోదరుడు యాదవ యువతిని ప్రేమించిన కారణంగా ఆ యువతి తండ్రి వెంకటేష్ ఒక యాదవుడని అతనికి తమ దైవం శ్రీకృష్ణ భగవానుడు గురించి తీయలేదని ప్రశ్నించారు. భగవంతుడే కులాలను విశ్వసించకుండా వివాహమాడినప్పుడు అప్పుడు యాదవ వంశ పెద్దలకు లేని వివక్ష ఇక్కడ సమాజంలో కుల వివక్ష ఎందుకు వచ్చిందని ఘాటుగా ప్రశ్నించారు. సమాజంలో పెట్రేగిపోతున్న కుల వివక్షను రూపుమాపడానికి హిందూ ధర్మ రక్షకులు, సనాతన ధర్మాన్ని కాపాడే వారు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భగవంతుడు సమాజంలో కుల మతాలకు అతీతంగా అందరిని సమానంగా చూడమని బోధించాడని మరి హిందూమతంలోని ఇలాంటి వివక్షలు పెరిగి చంపేందుకు కారణం అవుతుంటే వీటిపై మాట్లాడడానికి హిందూ ధర్మ రక్షకులు ముందుకు రావలసిన సమయం ఆసన్నమైందని సూచించారు. కుల వివక్ష కరోనా కంటే ప్రమాదకరమైనదని, కరోనా ను రూపుమాపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ఆ మహమ్మారిని పారద్రోలు ఎందుకు ఇలాంటి ప్రచార చర్యలు తీసుకున్నారు ప్రత్యేక నిధులు కేటాయించారు కుల వివక్షను కూడా రూపుమాపేందుకు అలాంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష వెంటనే పోదని కాకపోతే రాబోయే భవిష్యత్తులో కచ్చితంగా ఇది మంచి ఫలితాన్ని ఇస్తుందని మందకృష్ణ మాదిగ అన్నారు. అతడు ఎర్ర రాజశేఖర్ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపిన పోలీసులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. అయితే వారికి తొందరగా బెయిల్ రాకుండా జాగ్రత్తలు పోలీసులు తీసుకోవాలని సూచించారు. నిందితులు జైల్లో ఉన్నప్పుడే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వారికి శిక్ష పడే విధంగా ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కమిషన్ వెంటనే స్పందించి రాజశేఖర్ కుటుంబానికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇల్లు ఒక కోటి రూపాయల ఎక్స్గ్రేషియా అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో ఆయన ఫోన్లో మాట్లాడారు. అదేవిధంగా పోలీసు శాఖ అధికారులతో పాటు స్థానిక ఆర్డిఓ, ఎమ్మార్వో సరితతో ఫోన్లో మాట్లాడి బాధితులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహకారాన్ని అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. మిగతా హత్య కేసులతో పార్టీ ఈ కేసును ప్రభుత్వం చూడకూడదని పరోహత్యను ప్రత్యేకంగా చూసి ఇందులో కఠినతరమైన చట్టాలను అమలు చేసి బాధితులకు శిక్ష పడితేనే సమాజంలో మార్పు వస్తుందని మందకృష్ణ మాదిగ ఆకాంక్షించారు.

దేశంలో జరుగుతున్న మతాల ఘర్షణలో చనిపోయే వారి సంఖ్య అదే విధంగా రాజకీయ హత్యలు వీటన్నింటి కంటే కుల వివక్షతో జరిగే హత్యలే ఎక్కువగా ఉన్నాయని అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. మందకృష్ణ వెంట రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, కాంగ్రెస్ దళిత విభాగం నాయకులు జంగారు రవి, బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

## అవును...వాళ్లు పంది కొక్కుల్లా తింటున్నారు

**మున్సిపాలిటీ నూతన భవనం కు 18 కోట్లు ఖర్చు చేశారా**
**మున్సిపాలిటీ లో అందరు అధికారులకు వాటాలు**
**ఇంజనీరింగ్, శానిటరీ ,రెవెన్యూ, అకౌంట్ అధికారులకు వాటా ఎంత ?**
**సిపిఐ ( ఎం ఎల్) న్యూ డెమోక్ర సి ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుమార్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 తెలుగు వెలుగు**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మణికొండ మున్సిపల్ అధికారులు పంది కొక్కుల్లా ప్రజా ధనాన్ని తింటున్నాయని మున్సిపల్ నూతన భవనం కు 5 కోట్లు కూడా ఖర్చు చేయలేదని 18 కోట్లకు పైనే ఖర్చు చేశామని అధికారులు ప్రజా ధనాన్ని వాటాలు గా పంచుకున్నారని సిపిఐ ( ఎం ఎల్) న్యూ డెమోక్ర సి ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, శానిటరీ, ఇంజనీరింగ్, అకౌంట్స్ అధికారులకు డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారని వీరి వాటాల లెక్కలు ప్రజల ముందు పెట్టుతామని ప్రజలే వీరిని శిక్షిస్తారాని తెలిపారు .రెవెన్యూ, శానిటరీ, ఇంజనీరింగ్, అకౌంట్స్ అధికారుల లెక్కలు ప్రజల ముందు తెల్చుతామని ఆయన మండిపడ్డారు మున్సిపల్ లో ఒ అధికారి వేధింపులు భరించలేక అయ్యప్ప స్వామి మాల వేసుకున్న కాంట్రాక్టర్ కొడుకు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేశారని మున్సిపల్ కమిషనర్ తో సన్నిహితంగా ఉంటూ పైరవీలు చేసే పైరవీ కారుల లెక్కలు కూడా ప్రజల ముందు పెట్టుతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణికొండ మున్సిపల్ అధికారులు రాష్ట్ర ఎం ఎ యు డి కార్యాలయం లో ఎ అధికారికి ఎంత వాటా ఇస్తున్న వారు ఎవరో వారి వివరాలు ప్రజల ముందు పెట్టుతామని త్వరలోనే అవినీతి అధికారుల, మున్సిపల్ లో పైరవీలు చేసే వారి పేర్లు ప్రజలకు తెలుపు తామని ఆయన వివరించారు.

## జలమండలి పర్సనల్ డైరెక్టర్ కి సన్మానం

**హైదరాబాద్ నవంబర్ 24 తెలుగు వెలుగు**
జలమండలి పర్సనల్ డైరెక్టర్ గా.. ఇప్పటివరకు వివిధ హోదాలో ఎస్సి ఉద్యోగుల కోసం అందించిన సేవలను గుర్తింపుగా మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సన్మానించారు. రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు పర్సనల్ డైరెక్టర్ ఛాంబర్ లో సోమవారం రోజున ఆయను శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ గారి కి ఘనంగా శాలువాతో సత్కారం



**జూబ్లీహిల్స్ నవంబర్ 24 తెలుగు వెలుగు**
నియోజకవర్గ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు..
ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గ
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న వల్లాల నవీన్ యాదవ్ గారిని అభినందిస్తూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టెల మరింత సేవలు ప్రజలకు అందించాలని సూచించారు..బిలి
టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచనలు..సలహాల మేరకు నియోజకవర్గ ప్రజలకు.. అభివృద్ధి పథకాల అమలు..సంక్షేమం తో పాటు ప్రజలకు మరింత సమీపంగా సేవ చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు.. తదితరులు.. పాల్గొన్నారు..

## రౌడీయిజం గుండాయిజం చేస్తూ ఎమ్మెల్యే ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు...

**– ఎమ్మెల్యే కృష్ణారావు పై ధ్వజమెత్తిన కూకట్పల్లి కాంగ్రెస్ శ్రేణులు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తప్పుడు హామీలు ప్రత్యర్థి పార్టీల మీద తప్పుడు ప్రచారాలూ చేస్తూ 56 వేల దొంగ ఓట్లతో కూకట్పల్లి ఎమ్మెల్యేగా 3 మార్లు గెలిచి ప్రజలను మభ్యపెట్టి రాజకీయం చేస్తున్న మాధవరం కృష్ణారావుతో విసుగు చెంది ఆయనను నమ్ముకుంటే గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఒక్క ఎస్సీ ఎస్టీ లోన్ కూడా రాలేదని ఆయనతో ఉంటే తమకు సామాజికాభివృద్ధి జరగదని ఇలాంటి మోసపూరిత రాజకీయ నాయకున్ని నమ్ముకుని సర్వం కోల్పోయామని గ్రహించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ కులాలకు అత్యంత న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు రేషన్ కార్డులు, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, అలాగే ప్రతీ పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, గ్యాస్ ధరలు 500 రూపాయల సబ్సిడీ, లాంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తున్న రేవంత్ రెడ్డి కి అండగా ఉండాలని తీర్మానం చేసి ఆదివారం ఫతేనగర్ డివిజన్ లోని అమృత్ నగర్ తండా అధ్యక్షుడు సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గౌడ్ నాయక్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని వారి తండాకు ఆహ్వానించి తండా లోని ఇతర నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఖ అయితే ఇది తెలుసుకున్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాత్రికిరాత్రి తన గూండాలు రౌడీలను రంగంలోకి దింపి సదరు నాయకులను బెదిరించి వారు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో తన సమక్షంలో చేరి అందరి సమక్షంలో జరిగిందంతా అబద్ధమని చెప్పమని తీవ్ర వత్తిడి చేసి వారిని రాత్రంతా నిద్ర లేకుండా వేధించి బెదిరింపులకు గురి చేసి సోమవారం ప్రొద్దున వారిని ఆయన క్యాంప్ కార్యాలయంలో బలవంతంగా బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడం విడ్డూరం అని కాంగ్రెస్ రైలు అన్నారు.
గౌడ్ నాయక్ స్వయానా బండి రమేష్ కార్యాలయానికి వచ్చి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని తదనంతరం రమేష్ ని గౌడ్ నాయక్ స్వయంగా అమృత్ నగర్ కి తీసుకొని వెళ్లడం వెళ్లే దారిలో భారీగా స్వాగతం పలికి ఊరేగింపుగా వెళ్లి అక్కడ చేసిన సంబరం వీడియోలో చూడవచ్చు అన్నారు.
ఇలాంటి రౌడీయిజం గుండాయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఎమ్మెల్యేను తక్షణం అసెంబ్లీ నుండి బర్తరఫ్ చేయాలని కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## నియోపోలిస్ ఈ-ఆక్షన్ల తొలి దశలో రికార్డు స్థాయి బిడ్ విలువలు

**హైదరాబాద్ నవంబర్ 24 తెలుగు వెలుగు**
**హైదరాబాద్, ఇండియా ూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (ఎవీణూ) నియోపోలిస్కు సంబంధించిన తొలి సెట్ ఈ-ఆక్షన్లను విజయవంతంగా ప్రారంభించి, హైదరాబాద్ను భారతదేశంలో అత్యంత చురుకైన మరియు పట్టుదల గల రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా మరింత బలపరిచే చారిత్రాత్మక ఫలితాలను సాధించింది.**
2025 నవంబర్ 03న ఈ-ఆక్షన్ నోటిఫికేషన్ విడుదల, అనంతరం నవంబర్ 17 (ఆఫ్లైన్) మరియు నవంబర్ 20 (ఆన్లైన్) తేదీలలో నిర్వహించిన ప్రీ-బిడ్ సమావేశాలకు లభించిన విశేష స్పందన – ఇవన్నీ కలసి, ఈ రోజు నియోపోలిస్ స్కైలైన్ను అలంకరించే హోర్డింగ్కు తగిన ఫలితాలను అందించాయి.
ముఖ్యమైన రెండు భూమి ముక్కలు ూ ప్లాట్ 17 (4.59 ఎకరాలు) మరియు ప్లాట్ 18 (5.31 ఎకరాలు) ూ వరుసగా ఎకరాకు ?136.50 కోట్లు మరియు ?137.25 కోట్లు అనే రికార్డు ధరలకు ముగిశాయి. పోల్చి చూస్తే, 2023లో జరిగిన నియోపోలిస్ ఆక్షన్లలో సగటు ధర ఎకరాకు సుమారు ?73 కోట్లు. ప్రస్తుత ఫలితాలు భూ విలువల్లో 87 పెరుగుదలను సూచిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారుల విశ్వాసం ఈ కారిడార్పై ఎంతగా పెరిగిందో, అలాగే ఇది హైదరాబాద్లోని తదుపరి అత్యంత ప్రాధాన్యమైన గమ్యస్థానంగా ఎలా ఎదుగుతోందో స్పష్టంగా చూపిస్తుంది.





MSTC పోర్టల్లో ఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 2:00 వరకు జరగవలసిన వేలంలో 10 మంది ప్రముఖ జాతీయ-స్థానిక డెవలపర్లు తీవ్ర పోటీ పడ్డారు. ఉత్సాహభరితమైన బిడ్డింగ్ మధ్యాహ్నం 4:00 గంటలకు మించి కొనసాగింది.
ప్లాట్ 18ను మొదటగా MSN అర్బన్ వెంచర్స్ LLP సొంతం చేసుకోగా, వెంటనే వజ్రా హౌసింగ్ ప్రాజెక్ట్స్ LLP ప్లాట్ 17 విజేతగా నిలిచింది. ఈ రెండు వేలాల ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి మొత్తం ?1,356 కోట్ల మొనిటైజ్డ్ రెవెన్యూ లభించింది.
వేలం ప్రక్రియను విజయవంతంగా అమలు చేయడంలో HMDA, MSTC సంయుక్త సమన్వయం, అలాగే వేలం ముందు దశలో అందించిన సలహాలు కీలక పాత్ర పోషించాయి. కుష్మన్ & వేక్ఫీల్డ్ చేసిన ప్రాథమిక సన్నాహక పనులు, మార్కెట్ అవుట్రీచ్ను బలోపేతం చేయడంతో పాటు బిడ్డర్లకు సమాచారం ఆధారిత పాల్గొనడాన్ని సాధ్యంచేశాయి.
ఈ ఘన ఆరంభంతో, రాబోయే నవంబర్ 28, డిసెంబర్ 03 (నియోపోలిస్), మరియు డిసెంబర్ 05 (గోల్డెన్ మైల్) తేదీల్లో జరిగే ఈ-ఆక్షన్లు రియల్ ఎస్టేట్ మరియు డెవలప్మెంట్ వర్గాల నుండి మరింత ఆసక్తి మరియు పోటీని ఆకర్షించనున్నాయి.

## రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ

**జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**
**నేడు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ**
**3.50 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణి**

**హైదరాబాద్ నవంబర్ 24 తెలుగు వెలుగుఅన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఘనంగా నిర్వహించాలి**
మంత్రులు, ఎమ్మెల్యేలకు ముందస్తుగా సమాచారం అందించి సమన్వయం చేసుకోవాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ కు డిప్యూటీ సీఎం ఆదేశం



అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరిగే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్య తో పాటు గ్రామ సమాఖ్యలో ముఖ్యులందరూ హాజరయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలి
గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని వదిలేసింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఒక నమ్మకం, ధైర్యం వచ్చిందని డిప్యూటీ సీఎం తెలిపారు.
ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రెండు మూడు దఫాలుగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం. ఈనెల 25న మరో మారు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంచబోతున్నామని వివరించారు.
రాష్ట్రంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్లు అద్భుతంగా నిర్వహించారు. ప్రతి మండలం నుంచి సమాచారం అందింది అని డిప్యూటీ సీఎం తెలిపారు.
నాణ్యతతో కూడిన మంచి డిజైన్లు కలిగిన చీరలను పంపిణీ చేశారని మహిళా మణులు ఆనందం వ్యక్తం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు.
ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేరవేయడంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విజయవంతం చేసినందుకు కలెక్టర్లు అందరిని అభినందించారు.
వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సీతక్క, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
మంగళవారం నవంబర్ 25 2025

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

» గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
» పార్టీ కోసం పని చేసే వారికీ చాలా అవకాశాలు వస్తాయి
» అభ్యర్థి ఎంపిక నిర్ణయం మీదే.... అభ్యర్థి గెలుపు బాధ్యతా మీదే..
» పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేస్తే 10లక్షలు.... సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేస్తే 25 లక్షలు మంజూరు
» నేను రాజీనామా చేయడం లేదు..... నా ఎన్నికల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు
» స్పీకర్ నిర్ణయం ఎలా ఉన్నా నేను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా..
» 26వ తేదీ వరకు ఇద్దరు లేదా ముగ్గురు పేర్లతో అభ్యర్థుల ప్రతిపాదనలు అందించాలి
» స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24**
అందరం కలిసికట్టుగా, సమన్వయంతో పని చేసి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యత గ్రామ స్థాయి నాయకులదేనని, వారిని గెలిపించే బాధ్యత కూడా గ్రామ నాయకులదే నని స్పష్టం చేశారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకే అభ్యర్థుల ఎంపిక జరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఒకే అభ్యర్థి పోటీలో ఉండే విధంగా గ్రామ నాయకులు మండల స్థాయి నాయకుల సహకారంతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. పాత, కొత్త అనే బేధం లేకుండా అందరూ కలిసి పని చేయాలని కోరారు. గ్రామంలోని మహిళా, యువజన, అన్ని కుల సంఘాల మద్దతు కూడగట్టుకొని అందరిని కలుపుకొనిపోవాలని సూచించారు. అందుకు తగ్గట్లుగా కార్యాచరణలు, ప్రణాళికలు రూపొందించు కోవాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. ప్రస్తుతం అందరి చూపు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వైపే ఉందని, అందరికీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపించాలి. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలను గెలిపించి కానుకగా ఇచ్చి మరిన్ని అభివృద్ధి నిధులు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

**ప్రతిష్టాత్మకంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు......**
గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రతీ ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీ ముఖ్యమేనని అన్నారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలలో పార్టీ తరపున ఒక్కరికే అవకాశం వస్తుందని, ఇప్పుడు అవకాశం రాలేదని తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని అన్నారు. పార్టీ కోసం పని చేసే వారికీ చాలా అవకాశాలు వస్తాయని పార్టీకి విధేయులుగా పని చేసేవారికి అవకాశం కల్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవచ్చని సూచించారు.

**పదవులు అమ్ముకునే అలవాటు నాకు లేదు.....**
బి ఫాంలు, పదవులు అమ్ముకునే అలవాటు నాకు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తల దించుకునే పని ఎప్పటికి చేయనని గల్లా ఎగేరుకునేలానే పని చేస్తానని అన్నారు. ఫలానా వారే అభ్యర్థి అని నేను ఎవరికీ చెప్పానని అభ్యర్థి ఎంపిక నిర్ణయం మీదే... అభ్యర్థి గెలుపు బాధ్యత కూడా మీదేనని వెల్లడించారు. ఇది మీ ఎన్నికలని పార్టీని గెలిపించుకునే బాధ్యత కూడా మీదేనని సూచించారు. అభ్యర్థి ఎంపిక ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి 10లక్షలు, సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి 25లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

**రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాది...**
గతంలో ఎవరూ కాలువలను పట్టించుకోలేదాని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ప్రతీ చిన్న సమస్యను కూడా పరిష్కరిస్తూ కాలువల మారమ్మత్తు చేసి కాలువలు ఎక్కడి వరకు ఉన్నాయో అక్కడి వరకు గోదావరి జలాలు తీసుకువచ్చానని తెలిపారు. కాలువల ద్వారా పంటలకు నీరు అందించాం, చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నింపుకున్నామని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి రెండవ పంటకు కూడా సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికే ప్రతీ గ్రామంలో ఎస్సీపి, ఈజిఎస్, ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలు జరిగాయాని తెలిపారు. 2ఏళ్లలో ముఖ్యమంత్రి సహకారంతో రూ. 1400 కోట్ల నిధులు తీసుకువచ్చానని తెలిపారు. తట్టేడు మట్టి తీయలేని వాడు చాలా మాట్లాడుతారని, పని చేసే వారికే కష్టం విలువ తెలుస్తుందని విమర్శించారు.

**ఇతర పార్టీ అభ్యర్థి గెలిస్తే గ్రామ అభివృద్ధి కుంటుపడుతుంది..**
ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఈ విషయాన్నీ ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ బలపడాలి, సర్పంచ్ లు గెలవాలి గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గెలుపు బాధ్యతలు అందరం సమాన స్థాయిలో తీసుకోవాలని సూచించారు. 26వ తేదీ వరకు అన్ని గ్రామాలలో కమిటీల సమావేశాలు నిర్వహించి వారి నుండి అభ్యర్థుల వివరాలను తీసుకొని వాటిని క్రోడికరించి ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థుల ప్రతిపాదనల లిస్ట్ మండల కమిటీలు అందించాలని సూచించారు. అభ్యర్థులు ప్రతిపాదనలు ఎంత తక్కువగా ఉంటే అంత మంచిదని అన్నారు. ఈ ఎన్నికలు గ్రామ నాయకులకు పరీక్ష లాంటిదని ఈ ఎన్నికలలో ఎవరూ పార్టీకి పని చేస్తున్నారో, ఎవరు వ్యతిరేకంగా పని చేస్తున్నారో తెలిసిపోతుందని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో పరిశీలకులు ఉంటారని ప్రతీ ఒక్కరి పని తీరును పరిశీలిస్తారని వెల్లడించారు. ప్రజల అభిమానం ఉంటే మిమ్మల్ని ఎవరూ కాదనలేరని తెలిపారు.

**నేను రాజీనామా చేయడం లేదు...**
నేను రాజీనామా చేయడం లేదని, నా ఎన్నికల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. స్పీకర్ నిర్ణయం ఏవిధంగా ఉన్నా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నాకు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం ఉందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కడియం శ్రీహరి అంటేనే ఒక బ్రాండ్ అని రెండు తెలుగు రాష్ట్రాలే కాదు ఢిల్లీ వరకు బ్రాండ్ విలువ బ్రాండ్ కే ఉంటుందని అన్నారు. అందుకు కారణం నిజాయితీగా కచ్చితత్వంలో పని చేయడమే అని తెలిపారు. నాకు నాకపోతే నచ్చలేదని మొహం మీదనే చెప్తానని తెలిపారు. నియోజకవర్గం లో అవినీతి రహితంగా సేవలు అందిస్తున్న నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పీఏసీఎస్ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, జిల్లా, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనదే

» బిజెపి ఆధ్వర్యంలో.. భారీ ర్యాలీ
» బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24**
ఈ వందేమాతర గీతం స్వాతంత్ర ఉద్యమాన్ని ఉత్తేజపరిచి, దేశవ్యాప్తంగా ప్రజలను ఏకం చేసిందని, ఈ గేయం ఐక్యతకు, గర్వానికి ప్రతీకగా నిలుస్తుందని, భావితరాలకు స్ఫూర్తిగా అందించే బాధ్యత మనదేనని బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. సోమవారం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 150 కేంద్రాల్లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకల్లో భాగంగా.., సోమవారం పరకాల నియోజకవర్గం పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో.. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి స్కూల్ విద్యార్థులతో బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యార్థులు, నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రణ నినాదంలా నిలిచింది వందేమాతరం బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించింది. స్వతంత్ర సమరయోధులకు మనో బలాన్ని ఇచ్చింది. బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయపెట్టింది. భారతీయుల నోట మంత్రంలా మారిన వందేమాతరాన్ని పలికితే జైళ్ల వేసేవారని, ఈ రోజుకీ వందేమాతరం ఆలపించినా, విన్నా నరనరాన దేశభక్తి ని ఇముడింప చేస్తుందని, ఒళ్ళు పులకరిస్తుందన్నారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ మన జాతికి అందించిన ఆ గేయంలో ఉన్న శక్తి అది అని, పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావి తరాలకు ఘనంగా తెలియజేయాలని ఆ బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్,ఆర్ పి జయంతి లాల్,చందుపట్ల రాజేందర్రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారి,ఎర్రం రామన్న, మేకల రాజవీరు, ప్రధాన కార్యదర్శిలు సంఘు పురుషోత్తం,పాలకుర్తి తిరుపతి, బిజెపి జిల్లా నాయకులు కుక్కల విజయ్ కుమార్,మార్త బిక్షపతి,మార్త రాజభద్రయ్య, భాస్కరాచారి, దంతనాల సత్యం, పావుశెట్టి శ్రీనివాస్,కానుగుల గోపీనాథ్, ముత్యాల దేవేందర్,ఆకుల శ్రీధర్,ధర్నా సునీల్, దామ సతీష్,సంఘు నరేష్, మరాటి నర్సింగరావు,ఆకుల రాజేందర్, సారంగ నరేష్, దంతనాల కిరణ్,మై భారత్ ఇన్చార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ..

» మహిళా ఉన్నతే.. సమాజ ప్రగతి.. దేశ పురోగతి..
» మహిళలే ఈ దేశ అసలైన నిర్మాతలు.. మార్గదర్శకులు..




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24**
మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే మా ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. వారి ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, ఇల్లంద మార్కెట్ కమిటీ డైరక్టర్ మల్యాల దేవేందర్, ఇందిరమ్మ కమిటి సభ్యులు అంబాల యాకాంత, పూర్గుజ్జ కవిత, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు, సీనియర్ నాయకులు జక్కి గోపాల్, బిర్రు సురేందర్, మరుపట్ల ప్రశాంత్, బిర్రు దిలీప్, ఎం.డి జాఫర్, బిర్రు గోపాల్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బిర్రు మధు, యూత్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆర్రెలి నాగరాజు, అధికారులు ఏపీఎం రమణాచారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.కె హుస్సేన్, సిసి పిన్నింటి రేణుక, వివోఏ బిర్రు దయాకర్, కొండేటి సుమన్, తాటికాయల లావణ్య, ఆకారపు అనిత, వివో అధ్యక్షులు నిమ్మానీ కల్పన, దొమ్మటి స్వాతి, ఆకారపు వసంత, మహిళ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకవీర ఎల్లమ్మ దేవాలయంను సందర్శించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

» ఏకవీర ఎల్లమ్మ ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు
» వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24**
ఏకవీర ఎల్లమ్మ ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం తో పాటు ఇందుకు అవసరమైన నిధుల మంజూరు కొరకు కృషి చేస్తామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15 వ డివిజన్ పరిధి మొగిలిచర్ల లో ప్రసిద్ధి చెందిన ఏకవీర ఎల్లమ్మ దేవాలయంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు అర్జున్ రావు, లతో కలిసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య క్షేత్ర స్థాయిలో ఆలయ నిర్మాణ వైశిష్ట్యం, పురాతన శైలి, శిల్పకళ వంటి అంశాలను పరిశీలించి, ఆలయ పునరుద్ధరణకు అవసరమైన చర్యలను తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపి డా.కడియం కావ్య మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి మంజూరు చేయిస్తామన్నారు. రానున్న 100 సంవత్సరాల దృష్టిలో ఉంచుకొని అందుకు అవసరమైన మాస్టర్ ప్లాన్ ను రూపొందించుకొని ఆలయానికి అనుబంధంగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని అదనంగా తీసుకొని అందులో గార్డెనింగ్ ల్యాండ్ స్కేపింగ్ చేయాలని అన్నారు. గతం లో సుమారు 30 విగ్రహాలను ఆలయ ఆవరణ లో ఏర్పాటు చేయడం జరిగిందని, వాటికి పీఠాలు ఏర్పాటు చేసి అమర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ అక్కడ ఉన్న రాతిని తొలిచి నిర్మించిన గుహలతో పాటు ఇటీవల గ్రామం నుండి సేకరించిన శిల్పాలు శాసనాలు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని కలియ తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు అర్జున్ రావు, ఆర్కియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, డి ఆర్ ఓ విజయలక్ష్మి జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ , టార్చ్ అరవింద్ ఆర్యా తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి ని కలిసిన 62,63 డివిజన్ కార్పొరేటర్లు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24**
ఇటీవల నూతనంగా హనుమకొండ డిసిసి అధ్యక్షులుగా నియమితులైన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ని సోమవారం 62,63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ-సయ్యద్ రజాలి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పటిష్టత కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రాంతి భరత్ యూత్ కాంగ్రెస్ సయ్యద్ ఆసిఫ్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

» హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 159 అర్జీలు
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులను ప్రజలు అందించిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో గృహ నిర్మాణ, మున్సిపల్, రెవెన్యూ, డి ఆర్ డి ఓ, వ్యవసాయ, ఉపాధి కల్పన, ఇతర శాఖలకు సంబంధించి స్వీకరించిన 159 సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

మంగళవారం నవంబర్ 25 2025

# ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు





**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 24**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిని చేసిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థానం చైర్మెన్ రామారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు సైతం కొలువుదీరుతారంట అని

లికోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పంలిఅని అన్నారు.

మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశముతో సీఎం.రేవంత్ రెడ్డి గారీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ రామారావు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితేల ప్రణవ్ ఆదేశాల మేరకు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశామన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

పావలా వడ్డీకే రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సురేష్,మాజీ ఉప సర్పంచ్ రవి, కారోబార్ వీరన్న ఏపీఎం స్వామి, సీసీ జనార్దన్,సి ఏ లు లావణ్య,సుజాత గ్రామ మహిళా సంఘం సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్ లో చేరికలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 24:** రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్గాం మండల పరిధిలోని టిటిఎస్ అంతర్గాం గ్రామం నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి సుమారు 60 మంది నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వీరికి స్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పారు. పార్టీలో చేరిన వారిలో పెంటకోట ఆనంద్, అంగదాల రాజయ్య, గొల్లూరి నరేష్, బోకం రాజు, కడిదేసి వినయ్, ఎం.రాజేష్, దంబాల శ్యాం, వై.కాళిదాస్, ఎం.మణి, ఎర్రమశెట్టి లక్ష్మి, కడియాల పద్మ, కురువాడ శైలజ, ఆవుల సువర్ణ, ఎం.రాణి, గౌశ్య వేగంతో పాటు సుమారు 100 మంది నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిట్ల శంకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల నాగరాజు, అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబంతో కలసి పనిచేసేందుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి సాధర స్వాగతం పలుకుతూ ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డగా రామగుండం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అనేకమైన శాఖలతో సమన్వయం చేసుకొని ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్న తరుణంలో మీ చేరిక కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుతుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి గేయంగా వందల కోట్ల నిధులతోని అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో అగ్రభాగాన ఈ ప్రాంతాన్ని నిలబెట్టే మహెూత్తరమైన బాధ్యతను ఈ ప్రాంత ప్రజలు నియోజకవర్గ ప్రజలు నాకు ఇచ్చినందుకు వారి ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకొని ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టే విధంగా తన ప్రస్థానం ఉంటుందని అన్నారు. అనంతరం అంతర్గాం మండలం నుండి పార్టీలో చేరిన నాయకులు మహిళా నాయకురాలు అంతర్గాం మండల పార్టీ నాయకులు ఇటీవల నుతనంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని ఘనంగా సన్మానించారు.

# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం

**- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య**

**తెలుగు వెలుగు -భీమాదేవరపల్లి:**
భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు. మండలంలోని ముల్కనూర్ ఏకేవిఆర్ కళాశాలలో హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం విశిష్టత, హక్కులు, విధులు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. దేశంలో 6 కంపెనీల దగ్గరనే సంపద మొత్తం దాగి ఉన్నదన్నారు. నేడు ధనికులు మరింత ధనవంతులుగా, పేదలు మరింత పేదలుగా మారే



పరిస్థితిలో తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత సామాజిక కోణంలో ఆలోచించాలన్నారు. కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వీరన్న నాయక్ మాట్లాడుతూ దేశానికి కావలసిన అత్యున్నత చట్టమే రాజ్యాంగమని అన్నారు. దేశ కార్యనిర్వహణ రాజ్యాంగ విధివిధానాలతోనే నడుస్తుందన్నారు. హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ అందరికీ సమాన హక్కులు, విధులు, బాధ్యతలు తెలిసే విధంగా రాజ్యాంగం రాయడం జరిగిందన్నారు. జెఎసి మండల అధ్యక్షులు దేగల సారయ్య మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగం గుండె లాంటిదన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో యువత ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్పియాల ప్రకాష్ కళాశాల ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్, జేఏసీ నాయకులు రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మేకల వీరన్న, గాండ్ల పద్మ, చుంచు ఐలయ్య, వేముల జగదీష్ తాళ్లపల్లి ఆశీర్వాదం పెట్టెం కుమారస్వామి, ఒగ్గే శేఖర్, సిద్ధమల్ల రమేష్ , తూముల సదానందం, నాగిళ్ల సారయ్య, సిద్ధమల్ల శ్రీనివాస్, పోతునూరి సత్యనారాయణ, నాగిళ్ల చందర్, రేణికుంట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం

**- పది లక్షల గొంతులు ఏకమైవుదాం**
**- ఏఐసీఎఫ్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు**




**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 24:**
దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం అవసరం అని దానికోసం పది లక్షల గొంతులు ఏకమవ్వాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ గద్దపాటి విజయరాజు కోరారు. సోమవారం మంథని పట్టణంలోని శ్రీపాదకాలని సీయోను చర్చిలో నిర్వాహకులు అంకరి కుమార్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం క్రైస్తవ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ కోఆర్డినేటర్ గద్దపాటి విజయ రాజు మాట్లాడుతూ రాజు మాట్లాడుతూ 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హెూదాను బేషరతుగా కల్పించాలని అన్నారు. మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. దేశ శ్రేయస్సు దృష్ట్యా రాజకీయాలలో దళిత క్రైస్తవ యువకులు చురుకుగా పాల్గొనాలని కోరారు. దళిత క్రైస్తవులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దళిత క్రైస్తవులకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలుగా రాజ్యమే రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం ప్రపంచ చరిత్రలో మరెక్కడా లేదు, కేవలం ఇండియాలోనే ఈ విధంగా జరుగుతుందన్నారు. రాజ్యాంగం యస్.సి. లకు సమానంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని సూచిస్తుంది కానీ మతం ఆధారంగా యస్.సి. లకు హక్కులు అవకాశాలు తృణీకరించబడటం రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా దళిత క్రైస్తవులకు యస్.సి. హెూదా కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం, జస్టిస్ కే.జి. బాలకృష్ణన్ కమిటీ వేసి కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం క్రైస్తవుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని. దళిత క్రైస్తవులపై దాడులను కూడా నివారించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. సబ్ కా సాథ్ , సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే ప్రధాని నినాదం కేవలం మాటలకే పరిమితమయ్యిందన్నారు, దళిత క్రైస్తవులకు న్యాయం జరిగించుట ద్వారా మాత్రమే సమసమాజ వికాసం జరుగుతుందని కేంద్రం గుర్తించాలన్నారు. దళిత క్రైస్తవుల రాజ్యాంగపరమైన హక్కులు సాధించే వరకు పోరాటం ఆపేది లేదు, తెలంగాణ రాష్ట్రంలో పది లక్షల మంది దళిత క్రైస్తవ యువకులు తమ హక్కుల సాధన దిశగా అడుగులు వేస్తున్నారు.

దళిత క్రైస్తవులపై దాడులను అరికట్టాలి. కుల సర్టిఫికెట్ జారీ చేసే విషయంలో యస్.సి.లను క్రైస్తవులంటూ సర్టిఫికెట్ నిరాకరిస్తున్న రెవిన్యూ సీంబ్బందిపై కఠినచర్యలు చేపట్టాలి

ఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్, మిల్లర్ మూన్, అహరోన్, డేవిడ్ మార్క్, మేకల మల్లేశం, ఎలీషా, జాన్ పాల్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి చెస్ పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు.




**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 24**

హైదరాబాదులో జరిగిన అండర్ 19 ఎస్ జి ఎఫ్ చదరంగం పోటీలో కరీంనగర్ చెందిన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎంపికైనట్టు చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ తెలిపారు.బాలుర విభాగంలో సుప్రీత్,సాత్విక్,బాలికల విభాగంలో శ్లోకయుక్తి,జి. మేఘసంహిత ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో కర్ణాటకలో జరిగే జాతీయస్థాయి పోటీలో తెలంగాణ తరఫున ఆడుతున్నారు .ఎంపికైన క్రీడాకారులను జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు కంకటి కనకయ్య,అకాడమీ కోఆర్డినేటర్ సృజన్ కుమార్ అకాడమీ కోచ్ లు అనూష్ ,,అభిరామ్ ,రేవిక్ , అరుణ్ ప్రభు , శ్రీనిజ, స్వాతి, సిరి మేఘన, వరుణ్,తదితరులు అభినందించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 24:**



రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన తొమ్మిది మందిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా ఎనిమిది మందికి రూ.16 వేల జరిమానా విధించారు. ఒక వ్యక్తికి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

# సీనియర్ స్థాయి రాకెట్‌బాల్‌లో సత్తా చాటిన కోర జాన్సన్ విద్యార్థులు.



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 24**

ఈ నెల 22 వ తేదీన ఎస్ వి జె సి సిడిఫెన్స్ అకాడమీ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి రాకెట్‌బాల్ పోటీల్లో నగరంలోని కోరా జాన్సన్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి రాకెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు.పాటశాల కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులని పుష్ప గుచ్చాం, మెమెంటోలతో సత్కరించారు.చదువుతో పాటూ ఆటల్లో రాణించడం మా సంస్థ ప్రత్యేకత అని పోటీలకు తగిన ప్రోత్సాహం అంధించిన తల్లితండ్రులకి పాటశాల యజమాన్యం అభినందనలు తెలియజేసారు

# పల్లెల్లో ప్రతి స్వయం సహాయక సంఘ ఆడబిడ్డ ఇంటికీ ఇందిరమ్మ చీరల పంపిణీ



**- తాలెల్మ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ**

**తెలుగు వెలుగు , అందోలు ప్రతినిధి:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు చీరల పంపిణీ చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం తాలెల్మ గ్రామంలో సోమవారం ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మన గ్రామంలో ప్రతి ఒక్క మహిళ కు చీర అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంతూరి మాణిక్యం గౌడ్, మాజీ సర్పంచ్ గంగాదరి అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బగిలి మల్లన్న, మాజీ ఎంపీటీసీ దండు నాగభూషణం, యూత్ ఉపాధ్యక్షులు సింగూరు రాజు, సీనీయర్ కాంగ్రెస్ నాయకులు బగిలి అంజన్న, యువజన కాంగ్రెస్ నాయకులు గడి కాడి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు .

# ఇమ్మడి రవికి (ఐ బొమ్మ రవికి) పోలీసులు రక్షణ కల్పించాలి

– హ్యూమన్ రైట్స్ పౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ. ఎస్. శ్రీనివాస్



**తెలుగు వెలుగు –హైదరాబాద్:** ఫ్రాన్స్ లో స్థిరపడి, ఓటిటి కంటెంట్ నిమిషాల వ్యవధిలో పైరసీ చేసి తన సెల్ లో అప్లోడ్ చేస్తున్న ఐ బొమ్మ నిర్వాహకుడు, ఇమ్మడి రవికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ రక్షణ కల్పించాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏఎస్ శ్రీనివాస్ కోరారు. శనివారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఒక వ్యక్తిని చంపే, హక్కు ఎవరికీ లేదని, సినిమాలకు చెందిన కొంతమంది, ఇమ్మడి రవిని, ఎన్కౌంటర్ చేయాలని పోలీసుల ముందు మొరపెట్టుకోవడం తో అతని ప్రాణానికి రక్షణ ఉండదనే అనుమానం వ్యక్తం అవుతుందని, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, ఎన్కౌంటర్లకు హత్యలకు వ్యతిరేకమని అన్నారు.

**420 కేస్ పెట్టడం తప్పు కాదు...**

భారతీయ శిక్షాస్మృతి ( ఐపీసీ ) కింద తప్పు చేసిన వారిపై కేసు పెట్టడం తప్పు కాదని, రవి అసలు చేసింది తప్పా ఒప్ప అని అడిగితే మెజార్టీ ప్రజలు రవి కేస్ సపోర్ట్ చేస్తారని అందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు. అది మనందరికీ తెలిసిన విషయమే కానీ చట్టం దృష్టిలో అతను చేసింది తప్పే అని అన్నారు.

**మన దేశస్థుడు కాదు...**

ఇమ్మడి రవి మన దేశస్థుడు కాదని కరేబియన్ దేశంలో సిటిజన్షిప్ తీసుకున్నాడని, 88 లక్షలు చెల్లించి భారతదేశ పౌరసత్వం వదులుకొని అక్కడ పౌరసత్వం తీసుకున్నారని, రికార్డులు చెబుతున్నాయని అంటే టెక్నికల్ గా రవి భారతదేశంకు సంబంధించిన వ్యక్తి కాదని పోలీసుల వర్షన్ ప్రకారం నేరం వేరే దేశంలో జరిగింది మరి ఇక్కడ కేవలం ఎలా కేసు రిజిస్టర్ చేస్తారని ప్రశ్నించారు. న్యాయస్థానంలో కేసును రుజువు చేయడానికి పోలీసులు ఎలా ప్రయత్నాలు కొనసాగిస్తారని ప్రశ్నించారు. ఒక పేద మధ్యతరగతి కుటుంబం సినిమా హాల్లోకి వెళ్లి సినిమా చూడాలి అంటే తక్కువలో తక్కువ వెయ్యి రూపాయలు ఖర్చు అవుతుందని, ఉదాహరణతో వివరించారు.

**రాబిహుడ్ ఫార్ములా..**

పెద్దోడిని కొట్టి పేదోనికి పెట్టడం దానిని రాబిన్ హుడ్ ఫార్ములా అంటారని అన్నారు. అటు హాలీవుడ్ నుండి ఇటు టాలీవుడ్ వరకు, ఒక మాస్ హీరో సినిమా తీయాలంటే దానికి ఇది సక్సెస్ఫుల్ మంత్రగా పనిచేస్తుందని, ఈ కాన్సెప్ట్ ను నమ్ముకొని చాలామంది హీరోలు స్టార్ హీరోలు అయ్యారని, చాలామంది డైరెక్టర్లు స్టార్ డైరెక్టర్లు అయ్యారని, చాలామంది ప్రొడ్యూసర్లు (నిర్మాతలు) కోట్లకు పడగలెత్తారని కానీ ఇప్పుడు ఆలోచించండి వీళ్ళందరి లైఫ్ లోకి రాబిన్ ఫుడ్ రియల్ గా ఎంటర్ అయితే "బొమ్మ కనబడుతుందని" అన్నారు. అదే ప్రయత్నం రవి చేశాడని ఎందుకు అనుకోకూడదని అన్నారు. ఉదాహరణకు మొక్కజొన్న కిలో ఎంత ఉంటుంది? కిలో 20 రూపాయల వరకు ఉంటుంది అనుకుందాం అది పాప్కార్న్ చేసుకోవడానికి అయితే మొక్కజొన్న 80 రూపాయలు ఉంటుంది. ఇప్పుడు మీరు ఒక సినిమాకు పోయి ఒక డబ్బా పాప్కార్న్ కొందామంటే మహా అయితే 100 గ్రాముల మొక్కజొన్నతో పాప్ కార్న్ చేసి ఇస్తారు షాప్ వారు . 100 గ్రాముల మొక్కజొన్న అంటే 8 రూపాయలు, ఉదాహరణకు రెస్టారెంట్ బిజినెస్ ను పరిశీలిస్తే వారి రెంటు కరెంటు, రెంటు మెయిన్టెనెన్స్ ఇతర ఖర్చులు భరించాలి కదా దానికి ముడి సరుకులు మూడు వంతులు లెక్క వేసుకుంటారు అంటే 8 ఇంటూ 3-24. అని పాప్ కార్న్ రేటు ఎంత అంటే 24 రూపాయలు. కానీ మనం మినిమం ఖర్చు పెడుతున్నది 300 అని సేమ్ థింగ్ కూల్ డ్రింక్స్ అలియాస్ పురుగుల మందు ముడి సరుకు ఐదు రూపాయలు అయితే 100 నుండి 200 రూపాయలు ఖర్చు చేస్తున్నామని అదే సామాన్యుడు సినిమా చూడాలి అంటే, బండిలో పెట్రోల్ కొట్టించుకుని, అక్కడ నుంచి ఇక్కడకు వచ్చి సినిమా హాల్ కు పోవాలి సినిమా టికెట్టు, కొన్న పాప్ కార్న్, కొన్న కూల్ డ్రింకు, ఖర్చు ఎంతో ఆలోచిస్తే వెయ్యి రూపాయలు అవుతుంది అన్నారు. సినిమా భాషలో చెప్పాలంటే వాళ్ళ సక్సెస్ లో రెండు శాతం అంటే 98% రిస్కు తీసుకుని ఒక సినిమా చూస్తే రెండు శాతం సక్సెస్ ఓవరాల్ గా ఒక వ్యక్తికి అయ్యే ఖర్చు రూ.1000 ఇంత ఖర్చు పెట్టుకుని సినిమా చూడలేని వాళ్ళ కోసం రాబిన్ ఫుడ్ స్టైల్ లో అదే స్థితిలో అతని చేసింది దొంగతనం అతని దొంగ అనడంలో తప్పులేదు కానీ దొంగతనం చేసి వేరే వాళ్లకు చూపిస్తే, అతడేమో విలన్ అవుతున్నాడా, అయితే రవి చేసిన పని మంచి పని గొప్ప పని అనటం లేదు అన్నారు. ఇదే పని సినిమాలలో హీరోలా చేస్తే అతనికి కటౌట్లు, నీరాజనాలు, అదే మన జీవితంలోకి రియల్ గా వచ్చి చేస్తే కానీ విలనాన? పోలీసులు మాత్రం మేము ఎట్లా పట్టుకున్నామో చూశారా! అంటున్నారు. ఒక సినిమాను పైరసీ చేస్తే ఎంతోమంది వేలాదిమంది కష్టపడుతున్నారు వారు జీవితాలు నాశనమై నష్టపోతున్నారని అంటున్నారని, కానీ నిజానికి మీరు లాజిక్ గా ఆలోచిస్తే నష్టపోయేది నిర్మాతలు కాదు. ఒక కార్మికుడు. సినిమాకు పని చేసిన బయట కూలీ పని చేసిన అదే కూలి వస్తుందని మధ్యలో ఉన్న ఏజెంట్లే మొత్తం దొబ్బేస్తున్నారని వీళ్ళకేం తెలియడం లేదు పైసల విలువ అని కానీ నష్టపోతుంది ఎవరు? పైరసీ సినిమా వస్తే కష్టానికి మించి పేరు గొప్ప తోని కోట్ల కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటుండడం చూడండి వాళ్లు ఇదే పనిని సినిమాలో ఒక క్యారెక్టర్ చేస్తే వాడు హీరో అదే మీ జీవితాల్లోకి వచ్చి చేస్తే విలన్. కళా ప్రదర్శన పేరుతో కూల్డ్రింక్స్, పాపు కార్న్ లుడబుల్ ట్రిబుల్ రేట్లకు అమ్ముతున్న వారి గురించి ఆత్మ విమర్శ చేసుకుని ఆలోచించడం చేస్తే మనకే అర్థమవుతుందని అన్నారు. సినిమా వాళ్లు ఏమైనా సంసారులా?అని ప్రశ్నించారు. మనదేశంలో టాలెంట్ కి కొదవలేదని అన్నారు.ఆ టాలెంట్ ని మంచి పనికి ఉపయోగిస్తే దేశానికి మంచి చేసిన వారం అవుతామని అన్నారు.

**రవి టాలెంట్ ని పోలీసు శాఖ ఇంటిలిజెన్స్ శాఖ ఉపయోగించుకోవాలి**

ఒక పేద మధ్యతరగతి కుటుంబం సినిమా హాల్లోకి వెళ్లి సినిమా చూడాలి అంటే తక్కువలో తక్కువ వెయ్యి రూపాయల నుండి 1500 ఖర్చు పెట్టవలసి వస్తుందని హీరోలకు హీరోయిన్లకు కోట్ల కోట్ల రెమ్యూనరేషన్ ఇచ్చి అది కూడా సినిమా బడ్జెట్లోకి కలిపేసి మా సినిమాకి అంత ఖర్చు చేసాం ఇంత ఖర్చు చేసాం అని ఉన్న రేటు చాలదన్నట్లు మళ్లీ టికెట్ రేటు పెంచమని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసి ప్రజలకు సినిమాని ఇంకా దూరం చేస్తున్నది మీరు కాదా? అని ప్రశ్నించారు. రవి సినిమాలను ఇలా వినోదం కోసం చేస్తున్నాడా? లేక అతని టాలెంట్ చూపిద్దామని చేస్తున్నాడా? ఇంకేమైనా కారణాల చేత పైరసీ చేస్తున్నాడా అనేది పక్కన పెడితే అతని టాలెంట్ ని కనుక మన పోలీసు శాఖ ఇంటిలిజెంట్ శాఖ వాళ్ళు ఉపయోగించుకుంటే అది చాలావరకు అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు ఉపయోగపడతాయని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆలోచిస్తుందని సినిమా వాళ్లు కోరినట్టు రవిని ఎన్కౌంటర్ చేసే కంటే అతని టాలెంట్ ను వినియోగించుకునేందుకు అతనికి రక్షణ కల్పించాలని హ్యూమన్ రైట్స్ పౌండేషన్ వేడుకుంటుందని శ్రీనివాస్ కోరారు.

## వైద్యుల అంజన్ కుమార్ ను అభినందించిన అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ లీడర్స్.



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 24** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ 137 A లీడర్స్ కలిసి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షునిగా నియమితులైన వైద్యుల అంజన్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా వారిని కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణకు మద్దతు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ నిర్వహించే వివిధ సేవా కార్యక్రమాలకు వారి తోడ్పాటును అందించాలని విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎ.ఎ.సి.ఐ. జిల్లా గవర్నర్ అచీవర్స్ వెంకటేశ్వర్లు జిల్లా క్యాబినెట్ సెక్రటరీ పులాల శ్యామ్, పండుగ నాగరాజు, డిస్టిక్ పి ఆర్ ఓ. ఎం. విద్యాసాగర్ రెడ్డి, హైమవతి మహేష్, అడ్వకేట్ సుద్ధపల్లి ప్రసాద్ ,కుమారస్వామి, నాగేశ్వర్, గాలిపల్లి శ్రీనివాస్, అడ్వకేట్ నాజియా, అడ్వకేట్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు మండల స్థాయి చెకుముకి పోటీలలో ప్రథమ స్థానం



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 24**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి మండల స్థాయి చెకుముకి పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమంగా రాణిస్తూ పలు పోటీలలో విజయం సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లా స్థాయి పోటీలకు సైతం చాలా చక్కగా సిద్ధం కావాలని , విశ్లేషణాత్మకంగా సముచితంగా తెలియపరచాలని అని చెప్పారు.

మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఒంటెల శివ స్మరణ్ రెడ్డి 8వ తరగతి, ఎస్.రిశాల్, 9వ తరగతి , కే.ఓం కార్తికేయ, 10వ తరగతి తరగతి అత్యుత్తమ ప్రదర్శన కనబరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనరని వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత అర్హత సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు జిల్లా సంఘంలో మున్నూరు కాపులు క్రీస్తు శేషులు ఎన్టీఆర్ ఆగయ్య సంతాప సభ



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 24**

జరుపుకొని ఆయన జ్ఞాపకాలు కుల పెద్దలు కొనియాడారు నవరస నట సౌరాభముడు అన్న స్థాపించిన తెలుగుదేశం పార్టీలో మచ్చలేని తెలుగుదేశం పార్టీ నా దేశము నుండి తెలుగుదేశం స్థాపించిన నుండి జెండా పట్టుకుని స్వర్గస్తుల అయ్యేవరకు కండువా వేసుకుని మా నుండి దూరమైన మీకు బాధగా సంతాపం తెలియజేయడం జరిగింది మీరు కలలుగన్న స్థానానికి చేరుకోకపోయినా మీ పవిత్ర ఆత్మకు నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సినీ నటరాజకీయ రారాజు నందమూరి బాలకృష్ణ కరీంనగర్ లో ఉన్నటువంటి మున్నూరు కాపు ముద్దుబిడ్డలు అందరూ మీకు సంతాపం తెలియజేయడం జరిగినది శోకసముద్రంలో జిల్లా మున్నూరు కాపు నగర మున్నూరు కాపు మీ మనసులోని మాటలు కొనియాడారు అన్న బొబ్బిలిపులిగా మీరు కొండవీటి సింహం లాగా 70 సంవత్సరాలు సుదీర్ఘ సేవలు పార్టీకి అందించినారు కాపు సంఘానికి అందించినారు మీ సేవలు మరువలేనిది ఎన్టీఆర్ ఆగయ్య కి వారి కుటుంబానికి సంతాప సభ మల్లెల కుచ్చిన మందార మాలలు వలె మా యాదిలో జ్ఞాపకం ఉండిపోతారు ఎన్టీఆర్ ఆగయ్య అమర్ హే అమర్ హై ఆగయ్య అమర్ హై

ఈ కార్యక్రమం లో బొమ్మ రాతి శ్రీరామ చక్రవర్తి అర్బన్ బ్యాంక్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాతి రాధాకృష్ణ రాజశేఖర్ టైం పత్రిక అధినేత ఒంటెల కృష్ణ కాపు వాడ అధ్యక్షులు బొమ్మ రాతి రామచంద్రం కార్యదర్శి ఆకుల యాదయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన జిల్లా కార్యదర్శికార్యదర్శి రాష్ట్ర ఆది మల్లేశం పటేల్ కాశెట్టి శ్రీనివాస్ పటేల్ కోల సంపత్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ఏకే కుమార్ గారు బండి ప్రశాంత్ గ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ముప్పిడి బాలయ్య డిష్ మధు చింతల కిషన్ పసుల పటేల్ ఎన్టీఆర్ ఆగయ్య వియ్యంకుడు వారి అల్లుళ్ళు తదితరులు పాల్గొని సంతాపం తెలియజేసినారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మీ ఆది మల్లేశం పటేల్ ముందును కాపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు

# అద్దె డబ్బులు చెల్లించలేదని గిరిజన కళాశాల భవనానికి తాళం వేసిన యజమాని

– ఆగ్రహం వ్యక్తం చేసిన సిపిఎం పార్టీ నాయకులు




**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 24:** మంథని లోని గిరిజన గురుకుల బాలికల కళాశాల భవనానికి 8 మాసాలుగా అద్దె డబ్బులు ఇవ్వటం లేదని యజమాని కళాశాల కార్యాలయానికి తాళం వేయడం జరిగింది. సమాచారం అందుకున్న సిపిఎం పార్టీ నాయకులు కళాశాలను సందర్శించి రెవెన్యూ సిబ్బందితో కళాశాల సిబ్బంది మరియు యజమానితో చర్చలు జరిపారు .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథనిలో విద్యావ్యవస్థ రాను రాను నిర్వీర్యం అవుతుందని అన్నారు దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఏడు సంవత్సరాలుగా గిరిజన కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుందని ఇంకా ఎన్ని సంవత్సరాలు గిరిజన విద్యార్థులు అద్దె భవనాలలో ఉండాలని ప్రశ్నించారు ఎనిమిది మాసాలుగా అద్దె డబ్బులు యజమానికి ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు విద్యార్థులు సంవత్సర పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో కళాశాల భవనానికి తాళాలు వేసి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు విద్యార్థినులు రోడ్డుమీదికి వస్తే ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు అద్దె డబ్బులు చెల్లింపు విషయంలో ఆర్ సి ఓ చేతివాటం ప్రదర్శిస్తున్నాడని అనుకున్న పర్సంటేజ్ ప్రకారం మామూలు ఇవ్వకుంటే అద్దె డబ్బులు చెల్లించడం లేదని ఆర్ సి ఓ పనితీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు మంత్రిగారు స్పందించి ప్రభుత్వం నుండి రావలసిన అద్దె డబ్బులు విడుదల చేయాలని గిరిజన బాలికల కళాశాల భవనంతో పాటు ఇతర హాస్టళ్లకు పక్క భవనాలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఆయన వెంట సిపిఎం నాయకులు మంథని లింగయ్య బాబు రవి ఉన్నారు

# న్యాయవాదుల సమస్యలపై స్పందిస్తా..

– బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
– బార్ కౌన్సిల్ అభ్యర్థి గోకుల్ రామారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తానని, బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్,బార్ కౌన్సిల్ అభ్యర్థి గోకుల్ రామారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మెంబర్ గా పోటీ చేస్తున్నానని, న్యాయవాదులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర లీగల్ కో- కన్వీనర్ రేగుల రాజ్ కుమార్, అన్నల్ దాస్ వేణు, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, పర్లపెల్లి అంజయ్య, కొడిమ్యాల పురుషోత్తం,గొంటి శంకర్, కందుల క్రాంతికుమార్, బొజ్జ మహేందర్, పిల్లి మధు, బొజ్జం నరేష్,కనపర్తి రాజశేఖర్,తోట శేఖర్, అన్నపూర్ణ, మొగిలి సుజాత, పొత్తూరి జనార్ధన్ తదితరులున్నారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం నవంబర్ 25 2025

# వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో విద్యార్థుల గానం

**- బీజేపీ అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్**

**తెలుగు వెలుగు , అందోలు ప్రతినిధి:**
వట్టిపల్లి మండలం పోతులబోగుడ మోడల్ స్కూల్ & కాలేజ్ లో వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పూర్తి గేయాన్ని ఘనంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి వందేమాతరం దేశ స్వాతంత్ర్య





పోరాటంలో అందరికీ స్ఫూర్తినిచ్చిన గీతమని, ప్రతి విద్యార్థి పూర్తి గేయాన్ని నేర్చుకుని గర్వంగా ఆలపించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూమయ్య, వట్టిపల్లి మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్, బీజేవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ అనిల్, అలాగే శివమూర్తి, వెంకట్రావు, రాజు, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మోడల్ స్కూల్ పరిధిలోని విద్యార్థులు వందేమాతరం 150 ఏళ్లు పురస్కరించుకుని పూర్తి గేయాన్ని ఆలపించగా, బీజేవైఎం అధ్యక్షుడు మఠం చంద్రశేఖర్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# అందరికి స్ఫూర్తి దాత మంథని లో పాల తాత

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 24**



ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొంది.. 81 ఏళ్ల వయసులో ఆసుపత్రిలో రోగులకు నిత్యం ఉచితంగా పాలు అందిస్తూ పెద్దమనసు చాటుకుంటున్నారు పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన వసంత శర్మ ప్రతీ రోజూ ఉదయం తానే స్వయంగా పాల పంపిణీ చేయడం పై పలువురు ప్రశంసిస్తున్నారు పేదలు మాత్రం దేవుడు గా భావించడం ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని వసంత శర్మనుకొనియాడుతున్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించింది లేదు



**- పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి**
**- ఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 24:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పోలీస్ స్టేషన్ ను డీసీపీ భూక్యా రామ్ రెడ్డి సందర్శించారు. పెద్దపల్లి జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేస్తూ బాధితులకు పోలీసులపై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఇన్స్పెక్టర్ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయని, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐలని అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ భీమేష్, రమేష్, అనూష, ఉన్నారు.

# చీర్లవంచ గ్రామ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తా..

**- యువనాయకత్వానికి మద్దతు ఇవ్వండి**
**- టిఆర్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చల్ల వైష్ణవి**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



మధ్యమనేరు జలాశయంలో ముంపునకు గురైన చీర్లవంచ గ్రామ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థి చల్ల వైష్ణవి అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ముంపు గ్రామ బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి పట్టించుకోలేదని,18 ఏండ్లు నిండిన యువతీ,యువకులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల ప్యాకేజీ ఇస్తామని చెప్పి మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని, ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు యువనాయకత్వాన్ని బలపరిచి గెలిపించినట్లయితే గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని, తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున చీర్లవంచ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని, విద్యావంతురాలినైన నన్ను గెలిపించినట్లయితే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు.

# తన పెద్ద కొడుకు జ్ఞాపకార్థంతో బస్టాండ్ షెల్టర్ నిర్మించిన కుటుంబ సభ్యులు

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 24**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన సామాజిక కార్యకర్త పిల్లి సత్తయ్య తన పెద్ద కొడుకు కీ"శే" సాయికిరణ్ గత సంవత్సరం మరణించడంతో నేడు సంవత్సరికం రోజున బస్సు షెల్టర్ నిర్మించి ఆదర్శంగా నిలిచాడు తమ కొడుకు జ్ఞాపకార్థం స్వంత ఖర్చులతో తమ నాలుగు రోడ్ల ప్రధాన కూడలిలో అయినటువంటి మంథని-గోదావరిఖని ప్రధాన రహదారిపై బస్ షెల్టర్ నిర్మించి ప్రజలకు అంకితం చేశారు సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ బస్ షెల్టర్ వర్షం%-%ఎండలలో ప్రయాణికులకు పెద్ద ఉపయంగా మారనుందని తెలిపారు,వాడ ప్రజలకు



ఉపయోగపడే పని చేయాలని మా కొడుకు ప్రేమగా గుర్తుండాలని ఈ సేవ చేశాను అని తెలిపారు. అనంతరం సీట్లు,అరటిపండ్లు పంపిణీ చేశారు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఆయన సేవాభావాన్ని ప్రశంసించారు




పోచమ్మ వాడ ప్రజలు ఈ కొత్త బస్ షెల్టర్ ప్రారంభించిన ఆయనకు కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- కార్మిక శాఖ పోస్టర్ ఆవిష్కరణ**



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**భవన,ఇతర నిర్మాణ రంగ కార్మికులకు భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ**

భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రమాద, సహజ బీమాను పెంచగా, దానికి సంబంధించిన పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తో కలిసి ఆవిష్కరించారు.కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# లోకచంద్ర ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఈ తల్లి కడుపు కోత కనిపించడం లేదా**
**-జిల్లా ఎస్పీకి ఫిర్యాదు**
**-న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎస్పీ**

**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**



గత 50 రోజుల క్రితం బహుజన సమాజ్ పార్టీ అందోల్ నియోజకవర్గ నాయకుడు (క్లింకర యూట్యూబ్ ఛానల్ సీఈవో) అల్లె లోకచంద్ర (30) మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో కలకలం సృష్టించిందని, కాకపోతే ఆయన ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మోహన్ అన్నారు. సోమవారం మృతుడు లోకచంద్ర తల్లి అల్లె ప్రమీలతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బహుజన్ సమాజ్ పార్టీ బృందం వెళ్లి ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ లోకచంద్ర ఆత్మహత్యకు గల



కారణాలను లిఖితపూర్వకంగా, అలాగే జోగిపేట పట్టణంలోని ఓ స్థల వివాదానికి సంబంధించిన పత్రాలను ఎస్పీకి అందజేయగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ ఈ కేసులో ఓ పోలీసు అధికారిని సస్పెండ్ చేయడం జరిగిందని, మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదును కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ఆత్మహత్యకు కారకులైన ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, ఇందులో విచారణ జరుగుతుందని త్వరలోనే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపినట్టుగా మోహన్ వివరించారు. కాగా ఆయన ఆత్మహత్యకు గల కారణాలపై పూర్తి విచారణ జరిపి మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ మోహన్ తెలిపారు. అవసరమైతే ఈ కేసును




తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేసే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మోహన్, మృతుడి తల్లి అల్లె ప్రమీలలు తెలిపారు. ఎస్పిని కలిసిన వారిలో బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుధీర్, కార్యదర్శి అశోక్, అందోలు నియోజకవర్గ ఇంచార్జ్ బుచ్చయ్యతో పాటు మృతుడు లోక చంద్ర కుటుంబ సభ్యులు ఉన్నారు.

# చురుగ్గా కొనసాగుతున్న ఆలయ అభివృద్ధి పనులు

**- డ్రిల్లింగ్ మిషన్ తో పనులు చేపట్టిన అధికారులు**
**-దక్షిణం వైపు గోడ నిర్మాణానికి అడుగులు**
**- భారీ యంత్రంతో పనులు**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో ప్రభుత్వం వేగం పెంచింది. ప్రధాన ఆలయం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ, ఆలయ ఈవో, ఇంజనీరింగ్ కార్యాలయం, నివేదన తయారీ భవనం, గోదాం, కళాభవన్, కళ్యాణ కట్ట తదితర నిర్మాణాలను అధికారులు గతంలో కూల్చివేశారు. సోమవారం ఆలయ దక్షిణం వైపు రోడ్డుపై చెన్నై నుండి తెప్పించిన బహుబలి డ్రిల్ మిషన్ తో అధికారులు పిల్లర్లు నెలకొల్పేందుకు పనులను ప్రారంభించారు. ఈ మిషన్ తో లోతుగా గుంతలు తీసి పిల్లర్లను నిలబెడతారు. భారీ మిషన్ తో పనులు చేపడుతుండగా అటువైపు ప్రజలు వెళ్లకుండా, ఎలాంటి అంతరాయం జరగకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి

# గోశాలల కోసం గోరక్షకుల ఉద్యమం

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 24**
కరీంనగర్ జిల్లా లోని వివిధ మండలాలలో గోవులు విచ్చలవిడిగా తిరుగుతున్నయనీ ,చాలావరకు ప్రమాదాలు జరుగుతున్నాయనీ ఈ విషయంపై ఊట్కూరి రాధాకృష్ణ మాట్లాడుతూ వాటి వల్ల అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతు, కొంతమంది రైతులు పొద్దంతా రోడ్లపై విడిచిపెట్టి రాత్రి అయితే వాటి యొక్క దొడ్లలోకి చేరుస్తున్నారనీ , కొన్ని గోవులు మాత్రం రాత్రింబగళ్లు రోడ్లపై సంచరిస్తా ఉన్నాయనీ , కొంతమంది వాటిని తీసుకొని వెళ్లి కోతకు పంపిస్తు, వాటి వల్ల కొన్ని వేల కోట్ల సంపాదన దోచుకుంటున్నారనీ, తక్షణమే వాటికి గోశాలలు ఏర్పాటు చేసి ఆ గోవులను గోశాలలకు పంపించి రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం చేయాలని కోరుతూ ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

వెంటనే ఉన్నత అధికారులు స్పందించి మండలాలలో గోశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట విశ్వ హిందు పరిషత్ కార్యదర్శి పూనం మల్లేష్, జమ్మికుంట గోరక్ష ప్రముఖ దేవులపల్లి నవీన్ , తిరునగిరి జయకర్ , నిరూప్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ను కలిసిన దొడ్డేపల్లి రఘుపతి



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును సోమవారం బీసీ జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి.. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దొడ్డేపల్లి రఘుపతి మర్యాద పూర్వకంగా కలిసి.. పుష్పగుచ్చం అందజేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్ల కోసం.. బీసీల తరపున తమరు కేంద్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని ఈ సందర్భంగా దొడ్డేపల్లి రఘుపతి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును కోరారు.

# అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని పెంబర్తి శివారు లోని దత్తాత్రేయ కాలనీ లో కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, విజేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి నివాసంలో నిర్వహిస్తున్న పడిపూజ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ పడిపూజ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ టెంపుల్ చైర్మన్ సత్య గౌర చంద్రధాసను కలిసిన బుర్ర రమేష్ గౌడ్



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం హరే కృష్ణ మూమెంట్ తెలంగాణ చైర్మన్ శ్రీమన్ సత్య గౌర చంద్రధాసును సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి.. వారి ఆశీర్వాదం తీసుకున్నారు. గీతా జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భగవద్గీత పుస్తకాలను విరివిగా భక్త జనానికి చేర వేయాలని సత్య గౌర చంద్రధాసు బుర్ర రమేష్ గౌడ్ ను కోరారు. భగవద్గీత మానవాళికి ఇలా ఉండాలో జీవిత సత్యాలు నేర్పే గొప్ప గ్రంథమని కొనియాడారు. భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవవలసిన గొప్ప గ్రంథమన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భక్తి భావం పెంచడానికే హరే కృష్ణ మూమెంట్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ నమాగ్రాత ప్రభుజి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి లను కలిసిన నూతన డిసిసి అధ్యక్షులు



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యని, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సోమవారం నూతనంగా ఎన్నికైన హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నూతన డిసిసి అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండ, వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పార్టీ పటిష్టానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

# సురేఖమ్మ..నా కొడుకు నిశ్చితార్థంకు రావాలె!

» మంత్రి కొండా సురేఖను ప్రత్యేకంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
సురేఖమ్మ.. నా కొడుకు ఎంగేజ్‌మెంటుకు తప్పక రావాలంటూ..తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి కొండా సురేఖను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం మంత్రి కొండా సురేఖ జూబ్లీహిల్స్ నివాసానికి తన సతీమణి మల్లు నందినితో వచ్చి ఆమెను సాదరంగా ఆహ్వానించారు. నవంబర్ 26న హైదరాబాద్ లో జరుగనున్న తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య నిశ్చితార్థానికి మంత్రి సురేఖను ఆమె కుటుంబాన్ని స్వయంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికిన మంత్రి సురేఖ..సాంప్రదాయబద్ధంగా ఆహ్వానాన్ని స్వీకరించారు. అనంతరం సురేఖ మనవడు మురళీకృష్ణ పటేల్ తో, భట్టి విక్రమార్క కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు.

# ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నిజమైన ఆదివాసులకు న్యాయం చేయాలి

» తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో.. జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం హుజూరాబాద్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు హాజరై మాట్లాడుతూ.. ఎస్టీలు కానీ కులాలు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఎస్టి హోదా పొందుతున్న వాళ్ల వల్ల నిజమైన లంబాడీలకు, ఆదివాసి ఎరుకలతో పాటు ఇతర ఆదివాసి తెగలకు రాజ్యాంగ ఫలాలు అందక విద్యా ఉద్యోగ ఉపాధి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన లంబాడీలకు రాజకీయ పార్టీలలో పార్టీ పదవులతో పాటు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు నామినేటెడ్ పదవులు పొందుతున్నారు కాబట్టే లంబాడీల మధ్య ఆదివాసుల మధ్య గొడవలు ఉత్పన్నం అవుతున్నాయి. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని 1976 తర్వాత వచ్చిన లంబాడీలను ఎస్టి హోదా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లంబాడీలు ఇతర రాష్ట్రాల నుంచి వలస రావడం వల్లనే.. ఇతర తెగలకు రాజ్యాంగ ఫలాలు అందక అభివృద్ధి చెందలేక పోతున్నారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్రింది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1)ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎరుకల అభివృద్ధి కోసం ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలి, 2) గత ప్రభుత్వం 60 కోట్లతో కొత్తగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఎరుకల ఎంపవర్మెంట్ స్కీంని G.O.No. 56 / 2023 యధావిధిగా అమలు చేయాలన్నారు.గత ప్రభుత్వం హైదరాబాద్ నిజాంపేట్ లో ఏకలవ్య భవనం కోసం ఎకరం భూమి మూడున్నర కోట్లతో నిర్మించిన ఏకలవ్య భవనం నిధులు లేక భవనం పూర్తి కాలేదు అట్టి భవనం పూర్తిగా నిర్మాణం కావడానికి అదనంగా ఐదు కోట్లు బడ్జెట్ కేటాయించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు,కూతాడి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాడి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేవెల్లి రాజలింగం, జిల్లా ఉపాధ్యక్షులు కుతాడి కుమారస్వామి, మానకొండూరు మండల అధ్యక్షులు బండి సమ్మయ్య, జమ్మికుంట మండల అధ్యక్షులు కూతాడి తిరుపతి, ఎరుకల యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ లోకిని పూర్ణచందర్, కేతిరి రాజశేఖర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు హనుమకొండ జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య మానుపాటి రమేష్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడి కుమార్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు దుగ్యాల బాపు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులను సీజ్ చేయాలి

» హన్మకొండ జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబుకువామపక్ష విద్యార్థి సంఘాల వినతి పత్రం



తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
నిబంధనలకు భిన్నంగా ఫిట్నెస్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులను తక్షణమే సీజ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని చింతగట్టు లో గల రోడ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ ( ఆర్.టీ.ఓ.)లో జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు కు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో.. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. హన్మకొండ జిల్లా పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులు ప్రభుత్వ నియమ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు 1 లేదా 2 బస్సులకు ఆర్టీవో ఆఫీస్ లో ఫిట్ నెస్ చెకింగ్ చేయించుకుని
4 నుండి 20 వరకు ఫిట్నెస్ లేని బస్సులను యధేచ్ఛగా రోడ్లపై నడిపిస్తున్నాయని ఆరోపించారు. దీంతో విద్యార్థులు కనీస భద్రత లేని ప్రయాణాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల బస్సులు నడపాలంటే ప్రభుత్వం సూచించిన 13 నియమ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని, కానీ ప్రైవేట్ పాఠశాలలు ఏ ఒక్క నిబంధనను కూడా పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
కొన్ని ప్రైవేట్ పాఠశాలలు తమ బస్సులను సొంత స్థలంలో పార్కింగ్ చేయకుండా రోడ్ల పైన ప్రభుత్వ స్థలాలలో బస్సులను పార్కింగ్ చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల బస్సుల్లో కనీసం మెడికల్ కిట్లు, అటెండెంట్, ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకుండా నడుస్తున్నాయని, విద్యార్థులు కూర్చునే సామర్థ్యానికి విరుద్ధంగా అధిక లోడ్ తో విద్యార్థులను తరలిస్తున్నాయని, బస్సు డ్రైవర్లకు ఉదయం, సాయంత్రం బ్రీత్ ఎనలైజర్ తో పరీక్షలు నిర్వహించకుండా బస్సులు నడుపుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు బస్ డ్రైవర్లకు సంబంధించిన లైసెన్స్ మరియు ఇతర పత్రాలను ఒకరికి బదులు మరొకరివి సంబంధిత అధికారులకు చూపిస్తూ, కనీస వేతనాల చట్టం ప్రకారం జీతాలు ఇవ్వకుండా, పిఎఫ్, ఈపీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించకుండా మోసం చేస్తున్నరని తెలిపారు.
ఇప్పటికైనా సంబంధిత రవాణా శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ పాఠశాలన బస్సులను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత రవాణా శాఖ అధికారులను హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్ యు), గడ్డం నాగార్జున (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్), ఏం. ఏ హకీమ్ నవీద్ (ఏ.ఐ.ఎస్.బి), బాష బోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), బి.నరసింహా రావు (పి.డి.ఎస్.యు), మంద శ్రీకాంత్ (ఎస్.ఎఫ్.ఐ), మాస్ సావిత్రి (ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్), రాచకొండ రంజిత్ (పి.డి.ఎస్.యు), శ్రీపతి వినయ్ (ఏఐఎస్ఎఫ్) జస్వంత్ (ఎస్ఎఫ్ఐ),
పి.అనూష (పిడిఎస్.యు) తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక నాయకుడు బక్క జడ్సన్ ను బేషరతుగా విడుదల చేయాలి

» పెన్షనర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
పెన్షనర్ల హక్కుల కోసం, వాటి సాధన కోసం తన వంతుగా కృషి చేస్తున్న బక్క జడ్సన్ ను అకారణంగా అరెస్టు చేశారని, ప్రభుత్వం బేషరతుగా విడుదల చేయాలని తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ రాష్ట్ర శాఖ పక్షాన ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత మార్చి 2024 నుండి నేటి వరకు రిటైర్ అయిన ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్లకు న్యాయంగా రావలసిన పెన్షనరీ బకాయిలు ఈరోజు వరకు (సోమవారం) వరకు చెల్లించబడలేదని, వెంటనే బకాయిలు చెల్లించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ ( ఎస్ జి పి ఎ టి) పక్షాన అక్టోబర్ 27- 10- 2025న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు వందలాది పెన్షనర్లతో ధర్నా/ నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు పంపడం జరిగింది. అయినా ప్రభుత్వం నుండి స్పందన కరువైంది. పెన్షనర్స్ జె ఏ సి ఆధ్వర్యంలో 17-11-2025 నాడు వేలాది పెన్షనర్స్ తో హైదరాబాద్ ఇందిరాపార్క్,ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించినా ప్రభుత్వం నుండి ఉలుకు పలుకు లేక పోవడాన్ని పెన్షనర్స్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. గత 19 నెలలుగా నేటి వరకు రిటైర్ అయిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు వారికి సంబంధించి రావలసిన పెన్షనరీ బకాయిలు నేటివరకు జమ చేయకపోవడం వలన ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 26 మంది పెన్షనర్లు అశువులు బాసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 16 మంది పెన్షనర్లు అనారోగ్య కారణాలతో వివిధ హాస్పిటల్ లలో చికిత్స పొందుతున్నారు. వీరంతా కూడా గతంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ,మా తెలంగాణ రాష్ట్రం వస్తే ,మా బతుకులు మారిపోతాయి అని జరిగిన ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నవారే.. ఇటీవల రిటైర్ అయిన పెన్షనర్ ల పరిస్థితులు చూసి చలించి ప్రముఖ సామాజిక కార్యకర్త బక్క జడ్సన్ గత రెండు నెలలుగా అనేక వీడియో లు చేస్తూ, మరణించిన పెన్షనర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడిస్తూ, హాస్పిటల్ లలో చికిత్స పొందుతున్న పెన్షనర్స్ తో మాట్లాడుతూ, మా సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకు పోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వారు ఈ రోజు పెన్షనర్లకు మద్దతుగా వారి బకాయిలు వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వానికి సూచించాలని విజ్ఞప్తి చేయడానికి రాష్ట్ర గవర్నర్ అపాయింట్మెంట్ కొరకు రాజ్ భవన్ వద్దకు వెళ్ళిన క్రమంలో, శాంతియుతంగా గాంధేయ మార్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న బక్క జడ్సన్ ని పోలీస్ లు అక్రమంగా అరెస్ట్ చేయడం నీచమైన చర్య అని, పోలీస్ ల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, బక్క జడ్సన్ ని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఎ.రాజేంద్ర బాబు అధ్యక్షులు ఎం వి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్, అదనపు ప్రధాన కార్యదర్శి బి నర్సయ్య, ఆర్థిక కార్యదర్శి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ రాష్ట్ర శాఖ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వరంగల్ డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ కు ఘన సన్మానం

»అబ్దుల్ జబ్బర్ ఆధ్వర్యంలో..





తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24
వరంగల్ జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మొహమ్మద్ అయూబ్‌కు కాంగ్రెస్ మైనారిటీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. స్థానిక కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ నేతలు మహమ్మద్ అబ్దుల్ జబ్బర్, మహమ్మద్ మాక్దూమ్, మహమ్మద్ చాంద్ పాషా, హుసేన్ అలీ బెగ్, మహమ్మద్ మహబూబ్, మహమ్మద్ మాశూక్, సురేష్ సార్, మొహమ్మద్ సాహిర్, షేక్ సాదిక్, మహమ్మద్ తాహెర్ తదితరులు ప్రత్యేకంగా పాల్గొని అయూబ్‌కు పూలహారాలు వేసి సత్కరించే తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అయూబ్ ఎల్లప్పుడూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కష్టకాలంలో కూడా పార్టీ బలోపేతం కోసం పని చేసిన వ్యక్తి. ఆయన నాయకత్వంలో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ మరింత బలపడుతుందనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కరీంబాద్ రోడ్, ఎస్ఆర్ఆర్ తోట ఎదురుగా ఉన్న ఎస్బిఐ బ్యాంకు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన యువత కూడా భారీగా పాల్గొని, కొత్త జిల్లా అధ్యక్షుడిపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నినాదాలతో సందడి చేసిన ఈ కార్యక్రమం ఉత్సాహ భరితంగా సాగింది.

# డ్రగ్స్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దండి..



**డ్రగ్స్ వల్ల కలిగే ఇబ్బందులపై యువత, ప్రజలను చైతన్య పరచండి..**

**జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ పిలుపు..**

**హైదరాబాద్ నవంబర్ 24 తెలుగు వెలుగు**

కొత్త ఎక్సైజ్ స్టేషన్‌ను ప్రారంభించిన జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మీ.

హైదరాబాద్ నగరాన్ని , జీహెచ్ఎంసీ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్‌ను నిర్మూలించి డ్రగ్స్ ఫ్రీ మహానగరం గా తీర్చిదిద్దడానికి ఎక్సైజ్ శాఖ పూర్తి స్థాయిలో పని చేయాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ



అన్నారు. హైదరాబాద్‌లోని కొత్తగా ఏర్పడిన బంజారాహిల్స్ ఎక్సైజ్ స్టేషన్‌ను సోమవారం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ చేతుల మీదుగా ప్రారంభించారు. తెలంగాణలో కొత్త ఏర్పడిన 14 ఎక్సైజ్ స్టేషన్లను ప్రారంభించాలని ప్రొహిబిషనర్ అండ్ ఎక్సైజ్‌శాఖ కమిషనర్ సి.హరికిరణ్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు14 ఎక్సైజ్ స్టేషన్లలో రంగారెడ్డిలో తొమ్మిది, హైదరాబాద్‌లో మూడు సంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో ఒక్కొక్క ఎక్సైజ్ స్టేషన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ స్టేషన్ల ప్రారంభం సోమవారం 14 స్టేషన్లో ప్రారంభించారు. హైదరాబాద్ ఎక్సైజ్ డివిజన్లలోని మూడు ఎక్సైజ్ స్టేషన్లలో బంజారాహీల్స్ స్టేషన్‌ను మేయర్ గద్వాల విజయలక్ష్మీ, చిక్కడుపల్లి ఎక్సైజ్ స్టేషన్ జీహెచ్ఎంసీ డిప్యూటి మేయర్ మోతే శ్రీలత రెడ్డి,కార్పొరేటర్ సుప్రియలు, మారెడ్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌ను కంటోన్‌మెంట్ ఎమ్మెల్యే గణేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ అనిల్‌కుమార్‌రెడ్డి, ఈఎస్ పంచాక్షరీ, ఏఈఎస్ శ్రీనివాసరావులతోపాటు మూడు స్టేషన్ల సీఐలు బానోద్ పటేల్, రామకృష్ణ, జగన్‌మోహన్‌రెడ్డిలు పాల్గోన్నారు. శంషాబాద్ ఈఎస్ పరిధిలోని గండిపేట్‌ను ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, కొండపూర్ స్టేషన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రారంభించారు. ఈఎస్ కృష్ణప్రియతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. సరూర్‌నగర్ ఈఎస్ పరిధిలోని మీర్‌పేట్



ఎక్సైజ్ స్టేషన్‌ను రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరథ్, పెద్ద అంబర్‌పేట్ స్టేషన్ ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రారంభించారు. మేడ్చల్ ఈఎస్ పరిధిలోని కొంపల్లి, కూకట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్లను ఎక్సైజ్ సూపరింటెండ్ ఫయాజుద్దీన్, ఏఈఎస్ మాధవయ్యలు ప్రారంభించారు. మల్కాలగిరి ఈఎస్ పరిధిలో కాప్రాను ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నాచారం స్టేషన్‌ను ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డిలు, అల్వాల్ స్టేషన్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ ఎస్ నవీన్ కుమార్ ఉన్నారు. మెదక్‌లోని అమీన్‌పూర్ ఎక్సైజ్ స్టేషన్‌ను, ఎంపీ రఘునందన్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ప్రారంభించారు. మెదక్ డిప్యూటీ కమిషనర్ జె. హరి కిషన్, ఏ ఈ ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు. హసన్‌పర్తి స్టేషన్‌ను వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజు, డీసీ అంజన్‌రావు, ఈఎస్ చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

# పలుచోట్ల మంచినీటి సరఫరాలో పాక్షిక అంతరాయం

**హైదరాబాద్ నవంబర్ 24 తెలుగు వెలుగు**

మహానగరానికి మంచినీటి సరఫరా చేస్తున్న కృష్ణా ఫేజ్-1,2 %ు% 3 పంపింగ్ స్టేషన్లకు నిరంతరాయంగా విద్యుత్ ను సరఫరా చేసే బల్క్ ఫీడర్ల నిర్వహణ, దెబ్బతిన్న కరెంట్ ట్రాన్స్ఫార్మర్ (%జు%)ల స్థానంలో కొత్తవి అమర్చుటకు నాసర్లపల్లి జలమండలి పంపింగ్ స్టేషన్ల వద్ద ఉన్న 132 కెవి సబ్ స్టేషన్లకు తేదీ: 26.11.2025, బుధవారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, 6 గంటల పాటు టీజీ ట్రాన్స్ కో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.

కావున తేదీ: 26.11.2025, బుధవారం రోజున జలమండలి సరఫరా చేసే కృష్ణా ఫేస్ -1,2 & 3 లలో కింద పేర్కొన్న డివిజన్ ప్రాంతాల్లో నీటి సరఫరాలో పాక్షిక అంతరాయం ఏర్పడుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:**

1. ఓ అండ్ ఏం డివిజన్ నం-1: చార్మినార్
2. ఓ అండ్ ఏం డివిజన్ నం-2: వినయ్ నగర్
3. ఓ అండ్ ఏం డివిజన్ నం-3: బొజగుట్ట
4. ఓ అండ్ ఏం డివిజన్ నం-4: రెడ్ హిల్స్
5. ఓ అండ్ ఏం డివిజన్ నం-5: నారాయణ గూడ
6. ఓ అండ్ ఏం డివిజన్ నం-6: ఎస్ ఆర్ నగర్
7. ఓ అండ్ ఏం డివిజన్ నం-7: మారేడ్ పల్లి
8. ఓ అండ్ ఏం డివిజన్ నం-8: రియాసత్ నగర్
9. ఓ అండ్ ఏం డివిజన్ నం-9: కూకట్ పల్లి
10. ఓ అండ్ ఏం డివిజన్ నం-10: సాహెబ్ నగర్
11. ఓ అండ్ ఏం డివిజన్ నం-11: హయత్ నగర్
12. ఓ అండ్ ఏం డివిజన్ నం-13: సైనిక్ పురి
13. ఓ అండ్ ఏం డివిజన్ నం-14: ఉప్పల్
14. ఓ అండ్ ఏం డివిజన్ నం-15: హఫీజ్ పేట్
15. ఓ అండ్ ఏం డివిజన్ నం-16: రాజేంద్ర నగర్
16. ఓ అండ్ ఏం డివిజన్ నం-18: మణికొండ
17. ఓ అండ్ ఏం డివిజన్ నం-19: బోడుప్పల్
18. ఓ అండ్ ఏం డివిజన్ నం-20: మీర్ పేట్ డివిజన్ ప్రాంతాలు.

# సైబర్ ఉచ్చు నుంచి డాక్టర్ కుటుంబాన్ని రక్షించిన తెలంగాణ సైబర్ బ్యూరో

**సీబీఐ అధికారులమని బెదిరించి, మూడు రోజులు 'డిజిటల్ అరెస్ట్' మోసానికి పాల్పడిన సైబర్ మోసగాళ్లు**

**హైదరాబాద్: నవంబరు 24 తెలుగు వెలుగు**

సీబీఐ అధికారులమని చెప్పుకొంటూ సైబర్ మోసగాళ్లు బెదిరింపులకు పాల్పడిన 'డిజిటల్ అరెస్ట్' ఉచ్చు నుంచి భద్రాచలం ప్రాంతానికి చెందిన 80 ఏళ్ల వృద్ధ వైద్యుడి కుటుంబాన్ని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు రక్షించారు. కొత్తగూడెం జిల్లాలోని డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అధికారులు అత్యంత వేగంగా స్పందించి, మూడు రోజులు కొనసాగిన ఈ తీవ్రమైన మోసాన్ని అడ్డుకున్నారు.

డిజిటల్ అరెస్టుతో కుటుంబం నిర్బంధం

భద్రాచలంలో నీలా నర్సింగ్ హోమ్‌ను నిర్వహిస్తున్న 80 ఏళ్ల డాక్టర్ బుద్ధరాజు సుబ్బరాజు ఆయన కోడలు, మనవరాలు ఈ సైబర్ మోసానికి బాధితులయ్యారు. నవంబర్ 20, గురువారం రోజున డాక్టర్ సుబ్బరాజుకు సీబీఐ అధికారులమని చెప్పుకొనే వ్యక్తుల నుంచి వాట్సాప్ వీడియో కాల్ వచ్చింది. ఆయన ఆధార్ కార్డుతో ముంబైలో ఓ బ్యాంకు ఖాతా ఉందని, అది ఏకంగా 100కు పైగా క్రిమినల్ కేసులలో ఉపయోగించబడిందని అబద్ధాలు చెప్పి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేశారు. అంతేకాక, వారిని "సీబీఐ పర్యవేక్షణలో ఉంచినట్లు" హెచ్చరించి, ఎవరితోనూ మాట్లాడకూడదని, ప్రతి గంటకూ వీడియో కాల్ ద్వారా అందుబాటులో ఉండాలని ఒత్తిడి చేశారు. ఈ క్రమంలో, వారి బ్యాంకు ఖాతాల వివరాలు, ఎఫ్‌డీలు, ఇంట్లో ఉన్న నగదు వివరాలను మోసగాళ్లు తీసుకున్నారు. ఎఫ్‌డీలను వెంటనే రద్దు చేసి, ఆ డబ్బును వారికి పంపడానికి సిద్ధం కావాలని మూడు రోజులుగా నిరంతరం ఒత్తిడి చేశారు. ఈ కారణంగా ఆ కుటుంబం మూడు రోజులుగా తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై, ఇంట్లోనే ఉండిపోయింది.

సహాయకుడి అప్రమత్తతతో కాపాడిన పోలీసులు

కుటుంబం ఫోన్ ఎత్తకపోవడం, డాక్టర్ సుబ్బరాజు ఆసుపత్రికి రాకపోవడాన్ని గమనించిన ఆయన సహాయకుడు అనుమానం వ్యక్తం చేశాడు. పదేపదే ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. వెంటనే ఆ సహాయకుడు నవంబర్ 23 రాత్రి కొత్తగూడెం సైబర్ క్రైమ్ డీఎస్పీ అశోక్ బాబుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. సమాచారం అందిన వెంటనే డీఎస్పీ అశోక్ బాబు, ఇన్స్పెక్టర్ జితేందర్‌లు ఆ రాత్రే డాక్టర్ సుబ్బరాజు ఇంటికి చేరుకున్నారు. వెంటనే మోసగాళ్లతో ఆ కుటుంబానికి ఉన్న సమస్యను అడ్డుకున్నారు. అధికారుల వేగవంతమైన చర్యల వల్ల ఆ కుటుంబానికి జరగాల్సిన పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టం తప్పింది.

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ సమయోచితంగా స్పందించి వృద్ధుడి కుటుంబాన్ని రక్షించిన డీఎస్పీ అశోక్ బాబు, ఇన్స్పెక్టర్ జితేందర్‌లను అభినందించారు. ప్రస్తుతం, సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక దర్యాప్తును ప్రారంభించారు. మోసగాళ్ల ఐపి చిరునామాలు, కాల్ రూటింగ్ వివరాలు, పరికరాల గుర్తింపు సంఖ్యలను విశ్లేషిస్తున్నారు. సర్వీస్ ప్రొవైడర్లు, జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ ప్లాట్‌ఫామ్‌తో సమన్వయం చేసుకుంటూ మోసగాళ్ల నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయి.

ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులు ప్రజలకు ముఖ్యంగా వృద్ధులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. పోలీసులు, సీబీఐ లేదా ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఎప్పుడూ 'డిజిటల్ అరెస్టులు' లేదా వాట్సాప్ విచారణలు చేయదని, చట్టంలో ఏ అధికారికి కూడా డబ్బును ఎక్కడికైనా ట్రాన్స్‌ఫర్ చేయమని చెప్పే అధికారం లేదని స్పష్టం చేశారు. సైబర్ మోసం జరిగిందని అనుమానం వస్తే వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా %ఙఙఙ.ఎఎవతీఎవతీఱఎవ.స్త్రశఙ.ఱఅ%లో ఫిర్యాదు చేయాలని కోరారు.

# ఆడబిడ్డలు సంతోషంగా ఉంటేనే ఆ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి ఉంటుంది

**కొడంగల్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ నవంబర్ 24 తెలుగు వెలుగు**

ఆడబిడ్డలు సంతోషంగా ఉంటేనే ఆ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి ఉంటుందని ఆడబిడ్డల ఆత్మగౌరవంతో బ్రతికేలా ఉండాలని ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది ప్రతీ పేద తల్లి కళ్లల్లో ఆనందం చూడాలని సన్నబియ్యం పంపిణీ చేపట్టాం అని అన్నారు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం అని మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం.. వారిని ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం అదానీ అంబానీలతో పోటీ పడేలా సోలార్ ప్లాంట్ల నిర్వహణ మహిళలకు అప్పగించాం అని చెప్పారు మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాం హైటెక్ సిటీ శిల్పారామంలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు స్టాల్స్ ఏర్పాటు చేశాం ఆడబిడ్డలు తయారు చేసిన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్ లో అమెజాన్ తో సంప్రదింపులు జరుపుతున్నాం అని మీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంచి చదువు అందించడం ఒక్కటే మార్గం మీ పిల్లలు గొప్పగా చదువుకుంటేనే మీ జీవితాల్లో మార్పు సాధ్యమవుతుంది ని అన్నారు అందుకే



అక్షయ పాత్ర ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నాం ఏ విద్యార్థి కూడా ఆకలితో ఇబ్బంది పడకుండా చేస్తున్నాం అని సెంట్రలైజ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందించే కార్యక్రమం తీసుకున్నాం అని బిడ్డల గురించి కన్నతల్లి ఆలోచించినట్లుగా%ూ% మా ప్రభుత్వం ఆలోచించి వారి ఆకలి తీరుస్తోంది ని అన్నారు ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా మొదటి ప్రాధాన్యత అని కొడంగల్ నియోజకవర్గానికి మెడికల్, వెటర్నరీ, అగ్రి, పారామెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలలు , ఏటీసీలను, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలు, సైనిక్ స్కూల్ తీసుకొచ్చాం అని విద్య ఒక్కటే తరగని ఆస్తి అని రాష్ట్ర నలుమూలల నుంచి గొప్ప చదువులకోసం కొడంగల్ కు వెళ్లాలి అనేలా కొడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. 16 నెలల్లో అంతర్జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ హబ్ గా కొడంగల్ ను మార్చాలని ప్రయత్నిస్తున్నాం అని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నారని మూడేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేసి కొడంగల్ భూములు కృష్ణా జలాలతో తడుపుతాం అని అన్నారు పారిశ్రామిక వాడను అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దుతాం త్వరలోనే కొడంగల్ ప్రజలు రైలు కూత వినబోతున్నార ని కొడంగల్ ప్రజల దెబ్బై ఏళ్ల కల నెరవేరబోతుంది మరో తొమ్మిది నెలల్లో రైల్వే లైన్ ఏర్పాటు పనులు మొదలు కాబోతున్నాయి కొడంగల్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోబోతున్నాం అని అన్నారు అభివృద్ధిలో కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఒక మోడల్ గా మారుస్తాం సర్పంచ్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోండి ని అన్నారు ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న సారె ఇందిరమ్మ చీరలు అధికారులు ప్రతీ ఆడబిడ్డకు చీర చేరేలా చూడాలిదేశ్శ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలో ఉంటుందని రాజకీయాలకు అతీతంగా కొడంగల్ ను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు రావాలని అభిప్రాయిక మా ఆడబిడ్డలు అందరూ ఉండాలని కోరుతున్నా అని చెప్పారు

# నాకు అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టం

**అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుంది**

**ఈర్ష్యా, ద్వేషాలు,దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుంది**

**భగవంతుడు చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనే**


**41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మీలో చూస్తాం**

**అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్న**

**ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి అభినందనలు - అయ్యప్ప పడి పూజ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్ నవంబర్ 24 తెలుగు వెలుగు**





ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప నామస్మరణతో పడి పూజ కార్యక్రమం ఆద్యంతం ప్రతి ఒక్కరిని భక్తి పారవశ్యంలో మునిగేలా చేసింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో,పలువురు నాయకులతో కల్సి దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు ఆశీర్వాదం,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ...

"నాకు అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టం. ఇంత మంది అయ్యప్ప భక్తులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది. మంచి ఆధ్యాత్మిక భావన కలుగుతుంది. అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుంది. ఈర్ష్యా, ద్వేషాలు,దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుంది. భగవంతుడు కూడా చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనే కదా. 41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మీలో చూస్తాం. చన్నీటి స్నానం,ఒక్క పూట భోజనం,కటిక నేల మీద నిద్ర అయ్యప్ప దీక్షలో కఠిన నియమాలు. వాటిని పాటిస్తూ మండల కాలంలో గొప్ప మార్పు దీక్ష పరుల్లో కల్గుతుంది. అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడి, పంటలతో,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్న. ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి అభినందనలు." అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# గండిపేట నూతన ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ లో జిల్లా ఎక్సయిజ్ సూపరిండెంట్ కార్యాలయ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు ఇస్తామని ఎమ్మెల్యే హామీ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 తెలుగు వెలుగు**

రాజేంద్రనగర్ : తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా 14 ఎక్సయిజ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో బండ్లగూడ జాగీర్ లో గండిపేట నూతన ఎక్సయిజ్ స్టేషన్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని కట్టడి చేసే దిశగా ఎక్సయిజ్ శాఖను బలోపేతం చేస్తున్నామన్నారు. అందుకోసం నూతన ఎక్సయిజ్ అధికారులు,సిబ్బంది రిక్రూట్ మెంట్ తో పాటు నూతన స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎక్సయిజ్ సూపరిండెంట్ కృష్ణప్రియ, డిప్యూటీ ఎక్సయిజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన భీమేశ్వరాలయం

## - స్వామివారి సేవలో తరించిన భక్తులు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**





వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు స్వామి వారి ఆర్జిత సేవల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ ఎల్. రమాదేవి స్వయంగా సమస్యలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు సూచనలు చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయ సిబ్బంది ప్రతిరోజు విధుల్లో పాల్గొని భక్తులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆలయ సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ సిబ్బంది ఉన్నారు.

# జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**





రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ను సోమవారం వారి నివాసంలో వేములవాడ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శ్రీనివాస్ కు జిల్లా అధ్యక్ష పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడ్డ నాయకులను కార్యకర్తలను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య, నాగుల విష్ణు ప్రసాద్, అంబటి చందు, అనుపురం, శాభాష్ పల్లి మాజీ సర్పంచులు ఎర్రం రాజు, పండుగ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

## - టీ పిసి సి వైస్ ప్రసిడెంట్ టీ. సంగమేశ్వర్

**తెలుగు వెలుగు , అందోలు ప్రతినిధి:**



వట్పల్లి మండలం మర్వెల్లి గ్రామం లో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీ పి సి సి వైస్ ప్రెసిడెంట్ టీ. సంగమేశ్వర్, పాల్గొని ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు పటేల్, ఉప సర్పంచ్ బస్వరాజు, చిలపల్లి యాదప్పు, గ్రామ సమాఖ్య వి ఒ ఏ లు టీ లక్ష్మి, చిల్లపల్లి ధనలక్ష్మి, గ్రూప్ అధ్యక్షులు చాకలి కవిత,రాణి,కార్యదర్శి లు చిల్లపల్లి సునీత, మానస, కోశాధికారిలు మమత, సుమలత, మరియు మాజీ ఎం పి పి అనుసమ్మ, మల్లుగాల సునీత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు అలాగే దానంపల్లిలో చీరల పంపిణీ కార్యక్రమం అందోలు మండలం దానంపల్లి గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం ప్రతి ఇంట మహిళకు చీరల పంపిణీ చేశారు గ్రామంలోని ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య, ఆనంద్ రావు, రాములు, నర్సింలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**





ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి లబ్ధిదారుని కుటుంబంలో ఆనందం నెలకొందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో సగ్గు లావణ్య శ్రీనివాస్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారి ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని, ప్రతి నిరుపేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి, సంతోషంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వమన్న సంకల్పం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్, నాగుల విష్ణు ప్రసాద్, సాబీర్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, దుర్గం పరశురాం గౌడ్, నాగుల రవీందర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# శ్రీ గోవిందరాజ స్వామి గుట్ట దేవాలయ అర్చకులు మురళి కృష్ణ స్వామిని పరామర్శించిన జేపీసీ చేర్మెన్ గంగు ఉపేందర్ శర్మ

**తెలుగు వెలుగు వరంగల్ నవంబర్ 24**



సోమవారం ఉదయం 11 గంటలకు వరంగల్ నగరంలో ప్రాచీనమైన అతి పురాతనమైన శ్రీ గోవిందరాజస్వామి (గుట్ట) దేవాలయ అర్చకులు వరయోగుల మురళీకృష్ణ స్వామి గత వారం రోజుల క్రితం జనగామ జిల్లా రఘునాథపల్లి దగ్గర నడిగొండ శివారులో బస్సులో ప్రయాణిస్తున్న సందర్భంగా జరిగిన ప్రమాదంలో మురళీకృష్ణ స్వామి తీవ్రంగా గాయపడగా.., అట్టి ప్రమాదంలో తన ఎడమ కాలును కోల్పోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్ అదే విధంగా రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కూరగాయల మార్కెట్ వర్తక సంగం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు వరయోగుల సురేష్ విచ్చేసి పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ.. వరయోగుల మురళీకృష్ణ స్వామి కి బస్సు ప్రమాదంలో కాలు కోల్పోవడం చాలా విషాదకరమని తెలంగాణ అర్చక వెల్ఫేర్ బోర్డు నుండి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సహకారంతో ఆర్థిక సాయం అందే విధంగా ప్రయత్నం చేస్తానని అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ఈ విషయాన్ని తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మురళీకృష్ణ స్వామికి ఆర్థిక చేయూతనందిస్తానని అదేవిధంగా మురళీకృష్ణ స్వామి కి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నందున అతని భార్యకు కాంట్రాక్ట్ బేసిక్ లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చే విధంగా మంత్రి కొండా సురేఖ సహాయము చేసే విధంగా ప్రయత్నం చేస్తానని మురళీకృష్ణ స్వామి కుటుంబానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల దృష్టికి పై విషయాన్ని తెలియచేసి వారి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని మాట్లాడడం జరిగినది. పిదప రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మరియు మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ మాట్లాడుతూ, అతి నిరుపేద కుటుంబం చిన్నపిల్లలు గల మురళీకృష్ణ స్వామికి ప్రమాదంలో కాలు పోవడం చాలా దురదృష్టకరమని వారి కుటుంబానికి దేవాదాయ ధర్మాదాయ శాకామాత్రులైన శ్రీమతి కొండ సురేఖ మరియు కొండా మురళి దృష్టికి పై విషయము తీసుకువెళ్లి ప్రభుత్వపరంగా వలయోగుల మురళీకృష్ణ స్వామి గారికి తగిన విధంగా న్యాయం చేకూరుస్తామని మంత్రి కొండా సురేఖ అతి త్వరలో మురళీకృష్ణ స్వామి ఇంటికి తీసుకువచ్చి పరామర్శించి తగిన విధంగా సహాయ సహకారాలు మంత్రి అందించే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగినది. శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి మాట్లాడుతూ.. శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయంలో గత 30 సంవత్సరములు నుండి ఎటువంటి జీతభత్యాలు లేకుండా స్వామివారి నిత్య కైకర్యములు నిర్వహించుచు భక్తులు ఇచ్చే సంభావనలతో అతన్ని కుటుంబాన్ని పోషించుకుంటున్న మురళీకృష్ణ స్వామికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నందున ప్రభుత్వం అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించి వరయోగుల మురళీకృష్ణ స్వామి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా మనవి చేయడం జరిగినది. శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు తెలంగాణ అర్చక సమాఖ్య వరంగల్ అర్బన్ అధ్యక్షులు వరయోగుల శ్రీనివాస స్వామి, గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి దాస్యం వాసు. తిరునగరి ప్రశాంత్. తాడూరి గోపి. జగన్నాథం వెంకటేశ్వర్లు. దాస్యం రంగనాథ్ తోపాటు వికాస తరంగిణి సభ్యులు అయినా అడ్వకేట్ జేఏసీ నాయకులు వోడాపెల్లి శ్యామ్ కృష్ణ విచ్చేసి ప్రమాదంలో కాలు కోల్పోయిన మురళి కృష్ణ స్వామికి రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తూ ప్రతి ఒక్కరికి విన్నవిస్తూ అతిపెద్ద కుటుంబం అయినా మురళీకృష్ణకి ప్రతి ఒక్కరూ మానవతా సహాయము అందించి తమరికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించవలసినదిగా ఓడపల్లి శ్యామ్ కృష్ణ

# రహదారిపై ఘోర ప్రమాదం.. కారులో జర్నలిస్ట్ సజీవదహనం

» ఉదయం 5:30 గంటల ప్రాంతంలో ఘటన
» హన్మకొండ భీమారంలో విషాదఛాయలు
» కన్నీరుమున్నీరవుతున్న కుటుంబీకులు

**తెలుగు వెలుగు వరంగల్ నవంబర్ 24**





హైదరాబాద్ శివారు షామీర్‌పేట సమీపంలోని బాహ్య వలయ రహదారిపై సోమవారం వేకువజామున జరిగిన ఘోర ప్రమాదంలో యువ జర్నలిస్ట్, వ్యాపారవేత్త తాళ్లపల్లి దుర్గప్రసాద్(31) కారులోనే సజీవదహనమయ్యాడు. హన్మకొండ జిల్లా భీమారం వినాయకుడి గుడి సమీపంలో నివాసముంటున్న దుర్గ ప్రసాద్ ఈ69 ఛానల్ రాష్ట్ర బ్యూరోగా పనిచేస్తూనే.. వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పని నిమిత్తం హైదరాబాద్ వెళ్ళిన దుర్గప్రసాద్, అక్కడ తన అల్లుడి ఇంటి వద్ద కారు ఉంచి రైలులో విజయవాడ వెళ్లాడు. తిరిగి వచ్చి రాత్రి అక్కడే బస చేసి, ఉదయం స్వగ్రామానికి బయలుదేరాడు. ఉదయం 5:25 నుంచి 5:30 గంటల మధ్యలో షామీర్‌పేట వద్దకు రాగానే నడుపుతున్న ఎకో స్పోర్ట్ వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల తీవ్రతకు వాహనం లాక్ కావడంతో బయటకు రాలేక లోపలే చిక్కుకుపోయి అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. మృతుడి స్వగ్రామం హాసనపర్తి మండలం జగిరి కాగా, తండ్రి ప్రభాకర్ ఆర్టీసీలో తనిఖీ వాహన చోదకుడిగా పనిచేసి విరమణ పొందారు. సోదరుడు సురేష్ వివాహం అనంతరం ఉద్యోగ రీత్యా యూకేలో స్థిరపడ్డాడు. చేతికి అందివచ్చిన కొడుకు అకాల మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన ప్రోహిబిషన్ & ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24**





హసన్పర్తి మండల కేంద్రంలోని టిటిఎస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రోహిబిషన్ & ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ సీఐ దుర్గాభవాని ని కుర్చీలో కూర్చోబెట్టి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఈ స్టేషన్ పరిధిలో వచ్చే ప్రాంతాలను అధికారాలలను అడిగి తెలుసుకుని డ్రగ్స్, గంజాయి, గుడుంబా వంటివి లేకుండా నిర్మూలించాలని ఎక్సైజ్ అధికారులకు సూచన చేశారు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. హాసన్పర్తి టౌన్ లో ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు గార్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాల్లోకి రావాలని, గంజాయి, మత్తుపదార్థాల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. తాను అడిషనల్ డీసీపీ, నిజామాబాద్ సీపీగా ఉన్నప్పుడు ప్రత్యేక టీమ్స్ వేసి మత్తు పదార్థాల నివారణకు కృషి చేశామని చెప్పారు. మత్తు పదార్థాల నివారణకై ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంను ఏర్పాటు చేసిందని, ఎక్సైజ్ అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలని అన్నారు. హసన్పర్తి సమీపంలో అనేక కళాశాలలు ఉన్నాయని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఎక్సైజ్ అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల కోసం ఎక్సైజ్ శాఖ కీలకంగా పనిచేస్తోంది. అక్రమ మద్యం రవాణా, నకిలీ మద్యం తయారీ, గూడ్స్ స్మగ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు ఈ నూతన ఎక్సైజ్ స్టేషన్ మరింత బలంగా సేవలందిస్తుంది. ప్రజల సహకారం, అధికారుల కృషి ఉంటే మండలాన్ని పూర్తిగా అక్రమాల రహితంగా మార్చడం సాధ్యమవుతుంది. ప్రభుత్వ పథకాలను, చట్టాలను ప్రజలకు చేరవేయడంలో ఎక్సైజ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొనాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, హాసన్పర్తి, ఐనవోలు మండలాల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ డిపిఓ వరంగల్ అర్బన్ చంద్రశేఖర్, స్థానిక ఎక్సైజ్ సిఐ దుర్గా భవానీ, ఎస్ఐ వెంకన్న, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

» వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతా..

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 24**



నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని,రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి 62 డివిజన్ సోమిడిలో సుమారు 1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామీణ వాతారణంలో ఉన్న కాజీపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రధాన సమస్యలను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని,జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 62, 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్,సయ్యద్ విజయశ్రీ-రజాలి ఇతర ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# రిసిన్ విష ఉచ్చు నుండి భారత ప్రజలను కాపాడిన నిఘా వర్గాలు

**తెలుగు వెలుగు ం**

**రిసిన్ విష ఉచ్చు**

**» తీవ్రవాదాన్ని మించిన భయంకరమైన కుట్ర**

రిసిన్ రుచిలేని విషం. ఇది ఓ ముస్లిం మతోన్మాద వైద్యుడి చీకటి ప్రణాళిక
రిసిన్..ఈ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టాలి. ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన జీవ విషాలలో ఇది ఒకటి.

**» దీని ప్రత్యేకత ఏంటంటే**

దీనికి రుచి ఉండదు, వాసన ఉండదు.
మీ గ్లాసు నీటిలో కలిపినా అసలే ఏర్పడదు.
మీరు కలలో కూడా అనుమానించలేరు. మృత్యువు మీ ఆహారం రూపంలో వస్తుందని ఊహించలేరు.

చైనాలో MBBS చదివిన డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ అనే ఒక జిహాదీ,
తన వైద్య పరిజ్ఞానాన్ని మనుషులను బతికించడానికి కాదు, వేల మందిని చంపడానికి ఉపయోగించాలని నిర్ణయించుకున్నాడు.

**అతనో సైకోపాత్ కాదు, అతనో ఉగ్రవాది.**

సులభంగా దొరికే ఆముదం గింజల నుండి




రిసిన్‌ను ఎలా సేకరించాలో, దానిని ఎలా శుద్ధి చేయాలో అతనికి బాగా తెలుసు. తన జ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ చాలా కాలంగా ఆముదం గింజల నుండి రిసిన్‌ను తీస్తున్నాడు.

ఇది మాస్ పాయిజనింగ్. ఆయుధ తీవ్రవాదం కంటే ప్రమాదమైనది ఈ మాస్ పాయిజనింగ్ కుట్ర.
**ఈ కుట్ర లక్ష్యం నగరాలు.**

**ఈ జిహాదీ ప్లాన్ ఎంత భయంకరమైందంటే !**
ఢిల్లీ, అహ్మదాబాద్, లక్నో వంటి నగరాల్లో మంచినీరు లో, గుడి ప్రసాదాలలో ఈ విషాన్ని కలిపి, ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక విషప్రయోగాలతో సామూహిక జన హననం జరపడానికి ఈ ముఠా పాల్పడాలని చూశారు.

ఒక్కసారి ఈ విషం ప్రజల్లోకి చేరితే, అది ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక విషప్రయోగంగా చరిత్రలో నిలిచిపోయేది.
యాక్షన్ మొదలయ్యాక, వందలు, వేల మంది హాస్పిటల్స్ పాలై, ఏ కారణం లేకుండా చనిపోతుంటే, దేశమంతా భయంతో కుప్పకూలేది.

**» డ్రోన్ లతో ఆయుధ డెలివరీ**

డాక్టర్ సయ్యద్ ఒంటరివాడు కాదు. ఇతనికి సహచరులు మొహమ్మద్ సుహేల్, ఆజాద్‌లతో పాటు భారీ అంతర్జాతీయ సపోర్ట్ కూడా ఉంది.

**» ISIS కనెక్షన్**

వీరు టెలిగ్రామ్ ద్వారా ISIS హ్యాండ్లర్లతో నిరంతరం కోడ్‌లలో మాట్లాడుకునేవారు.

**» పాక్ హ్యాండ్లర్స్**

వీరికి ఆయుధాలు, నిధులు సమకూర్చింది పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్లు. ముఖ్యంగా డ్రోన్ల ద్వారా ఆయుధాలను వీరికి రహస్యంగా చేరవేసింది కూడా ఈ పాకిస్తాన్ హ్యాండ్లర్లే.

**» ఇది కేవలం విషప్రయోగం కాదు. ఒక మత ఉగ్రవాద యుద్ధం**

**» దేవుడిలా వచ్చి ఆదుకున్న ATS**

చీకటి ఎంత దట్టంగా కమ్ముకున్నా,
ఎక్కడో ఒక చోట వెలుగు ఉంటుంది. ఆ వెలుగే గుజరాత్ ATS (యాంటీ–టెర్రరిస్ట్ స్క్వాడ్).

నిఘా వర్గాల నుంచి అందిన చిన్న క్లూతో రంగంలోకి దిగిన ATS అధికారులు, ఛేదించ వీలుకాని అనుమానాస్పద సంభాషణలను, టెలిగ్రామ్ మెసేజ్‌లను డీకోడ్ చేశారు.
ఈ ముగ్గురు దుండగులను సరైన సమయానికి పట్టుకున్నారు.

అక్కడ రిసిన్ ఫ్యాక్టరీ లాంటి సెటప్‌ను చూసి, అధికారులు కూడా షాక్ అయ్యారు.
ఒక విషాదం జరగబోయే కొన్ని గంటల ముందు... గోల్ కీపర్ లాంటి ATS బంతిని గోల్ లో పడకుండా ఆపగలిగింది.

**» మౌనంగా కాపాడే హీరోలు**

మన దేశ భద్రతా సంస్థలు, యాంటీ–టెర్రర్ ఏజెన్సీలు చేస్తున్న పనిని మనం ఎప్పటికీ పూర్తిగా అర్థం చేసుకోలేం.
వారి పని ఒక గోల్ కీపర్ లాంటిది.

**» వారు ఎన్ని గోల్స్ ఆపారో ఎవరికీ తెలియదు, కానీ ఒక్క గోల్ విఫలమైతే మాత్రం అందరికీ తెలిసిపోతుంది**

ఈ రిసిన్ కుట్ర, గత పదేళ్లలో మన ఏజెన్సీలు భగ్నం చేసిన ఎన్నో కుట్రలలో ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే.
దేశాన్ని మౌనంగా కాపాడుతున్న మన ATS, నిఘా వర్గాలకు భారత ప్రజలందరూ సలాం చేస్తున్నారు.

## వడ్డ కురుమ సంఘం సమావేశం

### » అభివృద్ధి, సేవలపై చర్చ



**తెలుగు వెలుగు ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గంలోని చెంగిచెర్ల బీరప్ప గుడి ప్రాంగణంలో వడ్డ కురుమ సంఘం ప్రత్యేక సమావేశం జరిగింది. గొరిగే నర్సింహా కురుమ GNK నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. గుడి అభివృద్ధి, సమాజ సేవ, సభ్యుల సమస్యలు, భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమాజ ఐక్యతను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని సంఘ నేతలు తెలిపారు.


## అల్వాల్ లో స్పీడ్ డ్రైవింగ్

### » అమాయకుల ప్రాణాలకు ముప్పు




**తెలుగు వెలుగు ప్రతినిధి**
హైదరాబాద్‌లో అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ఇటీవల పలువురు మరణించారు. సెల్ఫ్ డ్రైవింగ్‌లో పొరపాట్లు, డివైడర్లు, మెట్రో పిల్లర్లను ఢీకొట్టడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. తాజాగా అల్వాల్‌లో కారు దుకాణాలపైకి దూసుకురావడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సూచిస్తున్నా కొందరు రైడర్లు వేగాన్ని తగ్గించడం లేదని, ఇది ప్రాణాల మీదకు తెచ్చుకుంటోందని ఈ ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్ వాసులు ఇకనైనా వేగాన్ని తగ్గించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ప్రేమ పెళ్లికి యువతి పేరెంట్స్ ఒప్పుకోలేదని యువకుడు సూసైడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి**
హైదరాబాద్‌లోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్లగూడలో ప్రేమించిన యువతి మోసం చేసిందని మదన్ యాదవ్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఓ యువతిని గత కొన్నేళ్లుగా ప్రేమిస్తున్న మదన్, ఆమె ఇంట్లో ప్రేమ పెళ్లికి నిరాకరించడంతో మనస్థాపానికి గురయ్యాడు. ప్రియురాలి పేరును చేతిపై పచ్చబొట్టుగా వేయించుకున్న మదన్, యువతికి ఇటీవల బావతో వివాహం నిశ్చయించడంతో తీవ్ర మనోవేదనకు లోనయ్యాడు. ఒకే కులానికి చెందినప్పటికీ ప్రేమ పెళ్లికి యువతి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో మోసపోయానని భావించి పురుగుల మందు తాగాడు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మదన్ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## స్కూటీ స్కిడ్ అయ్యి ఇద్దరు యువకుల మృతి



**తెలుగు వెలుగు ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ పీఎస్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. నేపాల్కు చెందిన కమల్ (20), దామర్ (16) అనే ఇద్దరు యువకులు ఘట్కేసర్ EWS కాలనీలో నివాసం ఉంటున్నారు. వారు స్కూటీపై భోగారం వెళ్లి, తిరిగి వస్తుండగా కొండాపూర్ సమీపంలో స్కూటీ అదుపుతప్పి స్కిడ్ అయి కింద పడిపోయారు. ఈ దుర్ఘటనలో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఘట్కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## ఆటో వెనుక 'ఐ బొమ్మ రవి' పోస్టర్

### - వైరల్ అవుతున్న ఫోటోలు




**తెలుగు వెలుగు ప్రతినిధి**
బొల్లారం కేశవ పేట ప్రాంతంలో ఒక ఆటో వెనుక అతికించిన 'ఐ బొమ్మ రవి' పోస్టర్ స్థానికులలో, ప్రయాణికులలో ఆసక్తిని రేకెత్తించింది. ఆటో డ్రైవర్ తన వాహనంపై ఈ ప్రత్యేక పోస్టర్‌ను ఉంచగా, దానిని చూసినవారు వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అది వైరల్‌గా మారింది. ఈ సంఘటన తెలంగాణ రాష్ట్రంలో చోటుచేసుకుంది.

## శామీర్ పేట్ లో కారు దగ్ధం

### - ఒక వ్యక్తి సజీవ దహనం



**తెలుగు వెలుగు ప్రతినిధి**
మేడ్చల్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. శామీర్పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై వెళ్తున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటల ధాటికి కారు డోర్లు లాక్ అవ్వడంతో డ్రైవర్ బయటకు రాలేక సజీవదహనమయ్యాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాన్ని వెలికితీసారు.

## విద్యార్థి జీవితంలో క్రీడలు చాలా కీలకం

**గాజెంగి తెలుగు వెలుగు మెటుపల్లి**
మెటుపల్లి లోని అంబేద్కర్ స్టేడియంలో సోమవారం జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అథ్లెటిక్ పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు.






క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, గ్రామీణ ప్రాంతాల ప్రతిభను వెలికితీయడానికి ఇవి దోహదపడతాయని ఆయన అన్నారు. క్రీడల్లో కృషి చేస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎలేటి ముత్యంరెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు. నిర్వాహకులను, కోచ్‌లను ఆయన అభినందించారు.

## ట్రాఫిక్ బాధలతో ప్రతాపసింగారానికి తరలివెళ్తున్న ప్రజలు




**తెలుగు వెలుగు ప్రతినిధి**
నగరంలో ఇరుకైన రోడ్లు, ట్రాఫిక్ సమస్యలతో విసిగిపోయిన ప్రజలు విశాలమైన సిటీ శివారు ప్రతాపసింగారానికి తరలివెళ్తున్నారు. నగరానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇళ్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇన్ఫోసిస్, ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉండటం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ప్రయాణ సౌకర్యాన్ని పెంచుతోంది. ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ స్కీం కింద 130 ఎకరాలను సేకరించి అభివృద్ధి చేస్తుండటంతో ఈ ప్రాంతంలో డిమాండ్ గణనీయంగా పెరిగింది.

## లారీ, ద్విచక్ర వాహనం ఢీ

### – ఒక వ్యక్తి మృతి



**తెలుగు వెలుగు మెటుపల్లి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 63 పై లారీ, TS 02ED 4398 నంబర్ గల ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.
ఈ దుర్ఘటనలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మరణించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి విచారణ జరుగుతోంది.

## మహిళల సర్వతోముఖాభివృద్ధి

### - ప్రభుత్వ లక్ష్యం



**తెలుగు వెలుగు కోరుట్ల**
రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల సర్వతోముఖాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని తెలిపారు. కోరుట్ల మండల కేంద్రంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ఆయన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో జీవాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం

తెలుగు సినిమా రంగంలో మరో విషాద సంఘటన చోటు చేసుకుంది. సీనియర్ దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం చెందారు. మాస్ మహరాజా రవితేజ కెరీర్ ప్రారంభ దినాల్లో ఆయన హీరోగా తెరకెక్కిన సినిమా 'మనసిచ్చాను'. సిహెచ్ సుధాకర్ నిర్మించిన ఈ సినిమాతో ప్రమోద్ కుమార్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. తొలుత దర్శకత్వ శాఖలో పనిచేసిన రవితేజ ఆ తర్వాత పలు చిత్రాలలో చిన్న చిన్న పాత్రలు చేశారు. 1999లో ఆయన సోలో హీరోగా 'నీ కోసం' మూవీ వచ్చింది. ఆ తర్వాత కూడా కొన్ని సినిమాల్లో కీలక పాత్రలు పోషించిన రవితేజ... సోలో హీరోగా వచ్చిన రెండో సినిమా 'మనసిచ్చాను'. ఇందులో మణిచందన (ఓజీనితిఇఁతజీనిటజీనిజీ) హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాకు ముందు ప్రమోద్ కుమార్... 'చిటికెల పందిరి'లో ఆ చిత్ర కథానాయకుల్లో ఒకరైన ఆనంద చక్రపాణి పరిచయంతో నటించారు. ఆపైన దర్శకత్వం వైపే మొగ్గు చూపారు. రవితేజ హీరోగా 'మనసిచ్చాను' చిత్రాన్ని రూపొందించిన తర్వాత ఆయనకు మరే అవకాశం రాలేదు. అయినా సినిమా రంగంలోనే కొనసాగుతూ ఉన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456